

హైదరాబాద్ వార్త



బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్ గెలుపు కోసం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నిజాంపేట్‌లో రోడ్ షోలో ప్రజలు ఘన స్వాగతం పలికారు

## మాటిచ్చి.. ఒట్టేస్తున్నా..

# ఓటేసి గెలిపించండి

పోలింగ్ సమయం దగ్గర పడుతున్న కొద్దీ రాజకీయ పార్టీల నేతలు ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. గెలుపోటములను ప్రభావితం చేసే సామాజిక వర్గాలకు చేరువయ్యేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నారు. గెలవగానే చెప్పిన పనులన్నీ చేస్తానని మాటివ్వడమే కాకుండా కొన్ని చోట్ల బాండు పేపరుపై సంతకాలు చేసి దాఖలాలున్నాయి. ఓటర్లలో విశ్వాసాన్ని నింపేందుకు జాతీయ స్థాయి నేతలనే కాకుండా, రాష్ట్ర స్థాయి, పొరుగు రాష్ట్రాల నుంచి పేరొందిన నాయకులను తీసుకువచ్చి ప్రచారంలోకి దించుతున్నారు.

హైదరాబాద్, నవంబరు 25 ప్రభాతవార్త :

**ఖర్చు కొండంత..లెక్కల్లో పిసరంత..** ఎన్నికలు అభ్యర్థుల చేతి చమురు వదిలిస్తుండగా, కొన్ని వర్గాలకు ఉపాధి లభిసోంది. నోటిఫికేసన్ వచ్చింది మొదలు అటు పార్టీలు, ఇటు అభ్యర్థులు విజయం సాధించేందుకు వీలుగా ఏర్పాట్లులో నిమగ్నమయ్యారు. రోజువారీ నిర్వహవించే ప్రచారానికి వాహనాలు, కార్యకర్తలకు భోజనాలు, సభలు, సమావేశాల నిర్వహణకు ఫంక్షన్ హాళ్లు, ప్రచార రథాలు, బ్యానర్లు, పోటీగా ఏర్పాటు చేసుకుంటడటం అన్ని వర్గాకలు కలిసి వస్తోంది. ఒక్కో అభ్యర్థికి రోజువారీగా సగటును రూ.2 నుంచి రూ.4లోల మేరకు వెచ్చిస్తున్నారు. కానీ ఇవేమీ అభ్యర్థులు చూపించే లెక్కట్లో కన్పించకెపోవడం గమనార్హం. ఎన్నికల పుణ్యమా అని హోటళ్లు, రెస్టారెంట్లకు గిరాకీ విపరీతంగా పెరిగింది. ఉదయం ఆరు గంటలకే ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తున్న పార్టీలు, తమ వెంట ప్రచారంలో పాల్గొనే నాయకులు, కార్యకర్తలకు అల్పాహారం, ఛాయ్, మధ్యాహ్నం భోజనం అందిస్తున్నారు. కొన్ని పార్టీలు ఆ రోజు ఏ కాలనీలో ప్రచారం ప్రారంభించాల్సి ఉంటుందో అక్కడికే మొబైల్ టిఫిన్ సెంటర్‌ను పిలిపించుకుని నాయకులు, కార్యకర్తలకు టిఫిన్లు అందిస్తునానరు.

**పోల్ మేనేజ్‌మెంట్ కీలకం..** ఇంతకాలం చేసిన ప్రచారం ఒక ఎత్తయితే పోలిగ్‌కు రంఎడు రోజులత ముందు చేసే పోల్ మేనేజ్‌మెంట్ గెలుపులో కీలకం కానుంది. ఇప్పటి వరకు బస్తీలు, కాలనీల్లో ఎవరికి ఏ మేరకు ఓటర్ల మద్దతు ఉందో, ఎక్కడ వ్యతిరేకత ఉందో, అందరూ ఒక అంచనాకు వచ్చారు. వీరి లెక్కలు తలకిందు చేసేలా చివరి రెండు రోజుల నేతల తాయిలాలు ప్రభావితం చూపుతాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. గత ఎఇన్నకల్లో తనకు వ్యతిరేకత ఉన్నచోట్ల ఒక్కో ఇంటికి ఏకంగా కొంత నజరానా ఇచ్చారని ప్రచారంలో ఉంది. చివరి రెండు రోజులు ఓటర్లను ప్రలతోభ పెట్టడానికి నేతలు అన్ని రకాలుగా సిద్ధం కాగా మరోవైపు వీటిని అరికట్టడానికి ఎన్నికల సిబ్బంది కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు.

# బలగమే బలం

- అనుచరులను నమ్మలేకపోతున్న అభ్యర్థులు
- కుటుంబ సభ్యులు, బంధువులతోనే అన్నిపనులు
- లావాదేవీలు, ఖర్చు వ్యూహ ప్రతివ్యూహాలు భాధ్యత వారికే
- పోల్ మేనేజ్‌మెంట్‌పైనా ప్రణాళికలు




హైదరాబాద్, నవంబర్ 25,ప్రభాతవార్త: నగరంలోని ఒప్రధాన పార్టీ అభ్యర్థి తరనపున వారి కుటుంబ సభ్యులు, బంధుగణమే అన్న చూసుకుంటుంది. వీరు చెప్పిన ప్రకారమే పోల్ మేనేజ్‌మెంట్ జరుగుతుంది. క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుంది. లోటుపాట్లు ఎక్క డొచ్చాయి. పార్టీ ఎక్కడ బలహీనంగా ఉంది. అలకలు ఎక్కడెక్కడ ఉన్నాయి. వారిని ఎలా బుజ్జగించాలి వంటి బాధ్యతలు చూసుకుంటున్నారు.అలాగే మరో ప్రధాన పార్టీ అభ్యర్థి పోల్ మేనేజ్‌మెంట్ పక్కా నిర్వహించేలా తన పిల్లలు, అల్లుళ్ల దగ్గరి బంధువులకు ప్రధాన బాధ్యత అప్పగించారు. ప్రచార ఖర్చులు, కార్యకర్తలు చేజారిపోకుండా ఉండేందుకు ద్వితీయ శ్రేణి నాయకులకు అవసరమైన డబ్బులు, ఇతర ఖర్చుబాధ్యత వీరే చూసుకుంటున్నారు. ఎన్నికల సమయం దగ్గరపడుతుండటంతో ఇంకో ప్రధానపార్టీ అభ్యర్థి కూడ తన సతీమణి, వారి సోదరులు, బామ్మర్దులను రంగంలోకి దింపారు. గతంలో జరిగిన పొరపాట్లకు తావివ్వకుండా పోల్ మేనేజ్‌మెంట్ పక్కాగా జరిగేలా వీరు ప్రణాళికలు సిద్ధం చేయడంలో నిమగ్నమయ్యారు. ఇలా ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులు ముఖ్యంగా ఖర్చు అదుపు తప్పకుండా అనవరసర ఖర్చును నిరోధించేందుకు అనివార్యంగా వీరిని రంగంలోకు దింపుతున్నారు. ఎన్నికల సమయంలో ఎవరిని నమ్మాలో .. ఎవరని నమ్మకూడదో అర్థం కాని పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో అభ్యర్థులు ఈసారి వారి కుటుంబసభ్యులు ,బంధువులను రంగంలోకి దింపారు. కీలకమైన బాధ్యతలన్నీ వారికే అప్పగించారు. డబ్బు, ప్యాకేజీలు, కోవర్టు ఆపరేషన్లు, మారుతున్న సమీకరణాలతో లావాదేవీలు, చర్చలు, నిధుల సమీకరణ, ఖర్చు వ్యూహ ప్రతివ్యూహాలు అన్నీ వీరే చూసుకుంటున్నారు.

**ప్రత్యర్థుల వ్యవహారాలపైనా..** ఓటర్లను అతమకు అనుకూలంగా మార్చుకునేందుకు, ముఖ్యమైన కార్యకలాపాలను పక్కా కొనసాగించేందుకు, ప్రత్యర్థుల వ్యవహారాలపైనా దృష్టిపెడుతున్నారు. ఎత్తులు, పైఎత్తులు వేసుకుంటూ ముందుకు కదులుతున్నారు. మరోవైపు ఏవర్గం ఓట్లు ఎటువైపు ఉన్నాయి. .ఆయా ఓట్లు ఏవిధంగా నమోదయ్యే అవాకాశముంది.. చీలిపోతాయా అనే విషయాలపైనా అభ్యర్థుల తరపున వారి కుటుంబ సభ్యులు, బంధువులు లెక్కలు వేసుకుంటున్నారు. వీటితోపాటు డివిజన్, వార్డు ,పోలింగ్ కేంద్రాల వారీగా జాబితాను తీసుకుంటున్నారు. అలాగే పోలింగ్ కేంద్రాల వారీగా జాబితాను దగ్గర ఉంచుకుని ఒక్కో ఓటరు వివరాలను ఆరా తీస్తున్నారు. ఫోన్‌నెంబర్లు సేకరించి వారికి ఫోన్ చేస్తూ పోలింగ్ రోజు తమపార్టీ అభ్యర్థికి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు.

**ఏం కావాలి..ఏం చేయాలి..** ఓవైపు ప్రధాన పార్టీల అభ్యర్థుల ప్రచారం హోరాహోరీగా కొనసాగుతుండగా.. మరోవైపు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నారు. ఇప్పటివరకు ఏం చేశారు..ఇక ముందు ఏం చేస్తారు.. తమకేంటి ప్రయోజనం వంటి ప్రశ్నలు ఓటర్లనుంచి వస్తుండటంతో వారిని ఎలాగైనా ప్రసన్నం చేసుకునేలా పార్టీల్లోని ప్రధాన నేతలు దిద్దుబాటు చర్యలు చేపట్టారు. మీకాలనీకి ఏంకావాలి.. ఎలాంటి పనులు అవసరం ఉందో జాబితాను తయారు చేసి ఇవ్వండి..అభ్యర్థి గెలిచిన వెంటనే పనులు చేసి పెట్టేబాధ్యత మేమే చూసుకుంటామని వారి ఓట్లు రాబట్టేందుకు అభ్యర్థుల తరపున పార్టీల్లో కీలక బాధ్యతలు నిర్వర్తించే నేతలు హామీ ఇవ్వడంతోపాటు మందు,విందు పార్టీలు ఏర్పాటు చేస్తున్నారు.



ఓటు అవగాహన రన్‌లో పాల్గొన్న విద్యార్థులు

## ప్రతిఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

### రీజెన్సీ విద్యార్థుల అవగాహన రన్

హైదరాబాద్,నవంబర్ 25,ప్రభాతవార్త: ప్రతి ఒక్కరూ రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కు సద్వినియోగం చేసుకోవాలంటూ హైదరాబాద్ ఎర్రమంజిల్‌లోని రీజెన్సీ కాలేజీ ఆఫ్ కలనరీ ఆర్ట్ అండ్ మేనేజ్‌మెంట్ ఓటు అవగాహన రన్‌ను నిర్వహించింది. ఇందులో పెద్ద ఎత్తున విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈసందర్భంగా నగరంలోని బంజారాహిల్స్ తదితర ప్రాంతాల్లో యువతకు, విద్యార్థులకు ఓటుపై అవగాహన కల్పించారు. ఓటు అనేది మనజీవితాలను మార్చే ఆయుధమని.. ఎన్నికల్లో ఓటు ప్రాధాన్యతను గుర్తించాలన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో మేము ఓటు వేస్తున్నాం ..మీరు ఓటు వినియోగంచుకోవాలని ప్రజలను కోరారు.


## న్యాయసేవలు చట్టాలపై విద్యార్థులకు అవగాహన అవసరం

### తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ సభ్యకార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి



నాంపల్లి, నవంబరు 25 ప్రభాతవార్త : జాతీయ న్యాయ దినోత్స వాన్ని పురస్కరించుకొని జరిగిన సదస్సులో తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ సభ్యకార్యదర్శి గోవర్ధన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని న్యాయసేవలు, చట్టాలపై అవగాహన అనే అంశాలు, వివిధ చట్టాల అమలుతీరును లా కాలేజీ విద్యార్థులకు వివరిస్తూ వీటిపై సంపూర్ణ అవగాహన, వృత్తి నైపుణ్యాలు సాధించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. చట్టాలున్నది ప్రజాహక్కు లు పరిరక్షించడానికని, వాటిని సక్రమంగా అమలు పరిచేలా చూడాల్సింది మన కర్తవ్యమని బోధించారు.

## హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు



పూజ కార్యక్రమంలో పాల్గొన్న చార్మినార్ రుద్ర భాస్కర్

చార్మినార్, నవంబరు 25 ప్రభాతవార్త : కార్తీక మాసం సందర్భంగా శనివారం ఘాన్సీ బజార్ వైదిక వచనాలయం ఆవరణలో ఉన్న శ్రీ హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు జరిగాయి. చార్మినార్ ఏసిపి రుద్ర భాస్కర్ వందిరంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఘాన్సీ బజార్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు మనీష్ కుమార్ అగర్వాల్ ఏసిపి రుద్రభాస్కర్‌ను శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు వ్యాపారులు పాల్గొన్నారు.

## ప్రజా ఆశీర్వాద సమావేశంలో

# పాల్గొన్న బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు



ఎమ్మెల్యే వివేకానందగౌడ్‌కు మద్దతు తెలుపుతున్న ప్రజలు

నిజాంపేట్, నవంబర్ 25, ప్రభాతవార్త : భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రజా ఆశీర్వాద సమావేశంలో శనివారం కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కెపి వివేకానంద గౌడ్, మేయర్ కోలన్ నీలా గోపాల్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, ప్రజాప్రతినిధులతో కలిసి 1వ డివిజన్ పరిధిలో స్థానిక డివిజన్ కార్పోరేటర్ విజయలక్ష్మీ సుబ్బారావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని పలువురు సీనియర్స్, యువకులు, మహిళలు, అసోసియేషన్ సభ్యులు భారీగా బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరందరికి ఎమ్మెల్యే వివేకానంద పార్టీ కండువా కప్పి అభినందనలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలో ఎంతో ప్రగతి సాధించామన్నారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన సంక్షేమాభి వృద్ధి పథకాలు వివరించారు. ఎల్లప్పుడు అందుబాటులో ఉండే ఎమ్మెల్యే వివేకానంద నాయకత్వంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు, కో అప్షన్ సభ్యులు, ఎన్ఎంసి బిఆర్ఎస్ అధ్యక్షులు, అయా డివిజన్ అధ్యక్షులు, ఆయా కాలనీ అసోసి యేషన్ సభ్యులు, అనుబంధ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, మహిళలు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ ఎరుకల జాతిని ఎస్టీ జాబితాలో చేర్చింది

### తెలంగాణ ఎరుకల సంఘ్




సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణ

సైఫాబాద్, నవంబరు 25 ప్రభాతవార్త: తరతరాలుగా విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాలలో ఎంతో వెనుకబడి దుర్భరదారిద్ర్య జీవితాన్ని గడుపుతున్న ఎరుకల జాతి సంక్షేమం, అభివృద్ధి కోసం నాడు ప్రధానిగా ఉన్న ఇందిరాగాంధీ 1976లో ఎస్టీ జాబితాలో చేర్చారని, ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకే సంపూర్ణంగా మద్దతు ఇస్తున్నామని తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘ్ ప్రకటించింది. ఈ నెల 30వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎరుకల జాతి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకే ఓట్లు వేసి గెలిపించుకుంటుందని సంఘ్ ధీమా వ్యక్తం చేసింది. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కెంబసారం కృష్ణ, కూరాకుల కృష్ణ మాట్లాడుతూ గత 9 సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్, బిఆర్ఎస్ ప్రభుత్వం ఎరుకల జాతికి చేసింది ఏమిలేదని, పది శాతానికి ఎస్టీ రిజర్వేషన్‌లు పెంచుతామని ప్రకటించి తీరని మోసం చేసిందని ఆరోపించారు. తమ జాతి సంక్షేమ కోసం కా ంగ్రెస్ పార్టీ ఎరుకల కార్పోరేషన్ ఏర్పాటు చేసి ప్రతి ఏడాది 500 కోట్లు కేటాయిస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొనడం జరిగిందని, ఇందుకు కాంగ్రెస్ నేతలు మల్లికార్జున్‌ఖర్గే, రేవంత్‌రెడ్డి, శ్రీధర్‌బాబుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో సంఘ్ నాయకులు వేవసారి జైపాల్, కుతాడి రవి, కావడి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.





గురునానక్ దేవ్‌జీ మహరాజ్ 554వ జన్మదినం సందర్భంగా శనివారం అఫ్జల్‌గంజ్‌లో ఊరేగింపులో పాల్గొన్న సిక్కు సోదరులు

## అందుబాటులో ఉండి మీ సమస్యలు పరిష్కరించే నాకు మీరు ఓటెయ్యండి

### సనత్‌నగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి తలసాని



బేగంపేట డివిజన్ లో పాదయాత్ర నిర్వహిస్తున్న తలసాని

బేగంపేట నవంబరు 25,ప్రభాతవార్త : ఎన్నికల సమయంలో వచ్చే వారి మాటలు నమ్మకండి అని సనత్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఓటర్లకు వివరించారు.శనివారం బేగంపేటలోని ఓల్డ్‌పాటిగడ్డ, నూర్ బాగ్, లలో ఆయన ఇంటింటి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పుడు ఎన్నికలు రావడం వల్ల వివిధ రాజకీయ నాయకులు మీవద్దకు వస్తున్నారని, ఇన్ని రోజులు ఆయాఆపార్టీల నాయకులు ఎక్కడికి పోయారని ప్రశ్నించారు.తాను నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ మీ కష్ట సుఖాలను పంచుకున్నానే విషయాన్ని గుర్తు చేసారు.తెలంగాణా రాష్ట్రం వచ్చిన తరువాత డ్రైనేజీ.రోడ్ల సమస్యలను పరిష్కరించామని చెప్పారు.పేద, మధ్య తరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకొని పలు సంక్షేమ కార్యక్రమాలను తెలంగాణా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. పేదింటి ఆడపడుచు పెండ్లికి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ కింద ఒక లక్ష 116 రూపాయలు ఆర్థిక సహాయం, వృద్దులు, వితంతువులకు పెన్షన్‌లు అందజేస్తున్నామని వివరించారు. ఓల్డ్‌పాటిగడ్డఓ జేఎన్ ఎన్ యూఆర్ఎం ఇండ్ల మరమ్మతులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని,చెప్పారు.మంత్రి వెంట కార్పోరేటర్ మహేశ్వరి, మాజీ కార్పోరేటర్ ఉప్పల తరుణి నాయి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, జనరల్ సెక్రటరీ ఆరిఫ్,నాయకులు నరేందర్, శ్రీహరి, సి,సత్యనారాయణ,అమరం శ్రీనివాసరెడ్డి, శేఖర్, మోహిన్, అజ్మత్, అఖిల్,జావేద్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓల్డ్ పాటి గడ్డ బీజేపీకి చెందిన సాయి, నాని, నితీష్, మహేష్‌లు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మంత్రి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## అభివృద్ధితో శేరిలింగంపల్లి రూపురేఖలు మార్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం

### శేరిలింగంపల్లి బిఆర్ఎస్ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ



చందానగర్ అపర్ణా కాలనీవాసులతో బిఆర్ఎస్ శేరిలింగంపల్లి అభ్యర్థి ఆరెకపూడి గాంధీ

సైబరాబాద్ ప్రతినిధి, నవంబరు 25 ప్రభాతవార్త : తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు అనంతరం కనివినీ ఎరుగని అభివృద్ధి పనులతో శేరిలింగంపల్లి రూపురేఖలు మార్చిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదని బిఆర్ఎస్ శేరిలింగంపల్లి నియోజకవర్గం అభ్యర్థి ఆరెకపూడి గాంధీ అన్నారు. రాష్ట్రంలోనే అత్యధిక నిధులను శేరిలింగంపల్లి నియోజకవర్గానికి తీసుకువచ్చి అభివ ృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా చందానగర్ డివిజన్ పరి ధిలోని అపర్ణా హిల్‌పార్కు అసోసియేషన్ సభ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని లక్ష్మివిహార్ ఫేజ్ 2లో కాలనీ వాసులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో శేరిలిం గంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్‌తో కలిసి పాల్గొన్నారు. వేదవ్యాస సేవా సంస్థ ఆధ్వ ర్యంలో మియాపూర్‌లోని నరేన్ గార్డెన్‌లో నిర్వహించిన బ్రాహ్మణుల కార్తీక వన సమారాధన కార్యక్రమానికి ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, ప్రణీత్ సంస్థల అధినేత కామరాజు నరేంద్ర, మాజీ కార్పొరేటర్ కందూరి నరేంద్రా చార్య, అనంద్ సూర్యలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరెకపూడి గాంధీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, ఐటి శాఖమంత్రి కెటిఆర్‌ల సహకారంతో అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లానని అన్నారు. ముఖ్యంగా నియోజకవర్గం అభివృద్ధి కోసం 9వేల కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. ఈ కార్యక్ర మంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్‌లో టాప్‌గేర్‌లో

# కొనసాగుతున్న తోకల ప్రచారం

- తోకలకు అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్న జనం
- భారీ రోడ్‌షోలతో ఆకట్టుకుంటున్న తోకల




ఎస్సీ వర్గీకరణపై కీలక నిర్ణయం తీసుకున్న మోడీ ప్రకటన పట్ల ఎమ్మార్పీఎస్ నేతలతో కలిసి హర్షం వ్యక్తం చేస్తున్న తోకల శ్రీనివాస్‌రెడ్డి

నార్సింగి, నవంబర్ 25 ప్రభాతవార్త : రాజేంద్ర నగర్ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి టాప్‌గేర్‌లో ప్రచారం చేస్తున్నారు. పోలింగ్ తేదీ దగ్గర పడుతుండడంతో వ్యూహం ప్రకారం ప్రచారంను నడిపిస్తున్నాడు. బిజెపి శ్రేణులు, ఎమ్మార్పీఎస్, జనసేన శ్రేణుల అందరూ కలిసి ప్రత్యర్థులైన బిఆర్ఎస్, కాంగ్రెస్‌లకు చుక్కలు చూపిస్తున్నారు. గండిపేట్, రాజేంద్రనగర్ సర్కిల్, శంషాబాద్ మండలాల పరిధుల్లో ఇప్పటికే నాలుగైదు సార్లు ఇంటింటి ప్రచారంతో పాటు భారీ రోడ్‌షోలు చేసి ప్రజల మనస్సులలో తిష్ట వేశారు. 15.ఏళ్లలో బిఆర్ఎస్ ఏమీ చేయలేదని, తనకు అవకాశం కల్పిస్తే చేసే అభివృద్ధిపై ప్రజలకు వివరిస్తూ తనదైన శైలిలో ప్రచారం నిర్వహిస్తూ, ప్రత్యర్థులను తికమకపెడుతున్నారు. అమిత్‌షా భారీ రోడ్‌షోతో ఒక్కసారిగా తోకల మైలేజ్ పెరిగిపోయింది.

**ఎస్సీ వర్గీకరణ కమిటీ ఏర్పాటుపై హార్షం :** ప్రధాన మంత్రి మోడీ ఎస్సీ వర్గీకరణ కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించడం పట్ల శ్రీనివాస్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మూడు దశాబ్దాల మాదిగల రిజర్వేషన్ కలను నెరవేర్చేందుకు మోడీ కీలక ముందడుగు వేయడం సంతోషంగా ఉందన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం కోసం మోడీ చర్యలు తీసుకుంటున్నారని, ఇప్పుడు మాదిగలంతా మోడీకి అండగా నిలువాలని తోకల శ్రీని వాస్‌రెడ్డి కోరారు. రాజేంద్రనగర్, నార్సింగి, పుప్పాలగూడ ప్రాంతాలకు చెందిన గేటెడ్ కమ్యూ నిటీ, అపార్టుమెంట్ల ప్రజలతో సమావేశం అయ్యి, వారి ఇబ్బందులు తెలుసుకున్నానని, ఎన్నికల అనంతరం పరిష్కరిస్తానని తెలిపారు. మైలార్‌దేవుపల్లిలో రెండుమార్లు కార్పోరేటర్‌గా ఎంపికై రూ.103.కోట్లను తీసుకు వచ్చి అభివృద్ధి చేశానని, ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే వెయ్యి కోట్లు తెచ్చి అభివృద్ధి చేస్తానని, కమలం గుర్తుపై ఓట్లేసి భారీ మెజారిటీ ఇవ్వాలని తోకల కోరారు.

## నిరుద్యోగ చైతన్య బస్సు యాత్రకు అనుమతి ఇవ్వకపోవడం ధారుణం

### ఓ.యూ జేఏసీ, టీపీపీఏ అధ్యక్షుడు పార్వతీ భాస్కర్



తార్నాక, నవంబర్ 25 ప్రభాతవార్త: ప్రభుత్వం నిరుద్యోగ చైతన్య బస్సు యాత్రకు అనుమతి ఇవ్వకపోవడం ధారుణమని ఓ.యూ జేఏసీ, టీపీపీఏ అధ్యక్షుడు పార్వతీ భాస్కర్ మండిపడ్డారు. చేవెళ్ల నియోజక వర్గం పరిధిలో నిరుద్యోగ సమస్య పరిష్కారానికి విద్యార్థి నిరుద్యోగ చైతన్య బస్సు యాత్రకు ప్రభుత్వం అనుమతి నిరాకరణకు నిరసనగా ఓ.యూ జేఏసీ,టీపీపీ అధ్యక్షుడు పార్వతీ భాస్కర్ ఆర్ట్స్ కాలేజ్ ఎదుట టీషర్టులను పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్వతీ భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వస్తే నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుందని లాఠి దెబ్బలు,తిన్నామని కేసులకు లెక్కచేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డే శంకర్, శశికాంత్,అనిల్, సాయికుమార్ యాదవ్, మాలోతు భవ్ సింగ్, విధ్యార్థులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గెలిచిన వెంటనే 6గ్యారెంటీల అమలు

**శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి వి.జగదీశ్వర్‌గౌడ్**

**కాంగ్రెస్ శ్రేణులతో కలిసి జగదీశ్వర్‌గౌడ్ ముమ్మర ప్రచారం**



పిజెఆర్ స్టేడియంలో ప్రచారం నిర్వహిస్తున్న శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్

సైబరాబాద్ ప్రతినిధి, నవంబరు 25 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచిన వెంటనే కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయడం జరుగుతుందని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ సొంతమని, కాంగ్రెస్ పార్టీకే తెలంగాణలో అధికారం కట్టబెట్టి సంక్షేమ యుగానికి నాంది పలకాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా చందానగర్‌లో భారీ రోడ్‌షో నిర్వహించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు జెరిపాటి జైపాల్, రఘునందన్‌రెడ్డిలతో కలిసి రోడ్‌షో ద్వారా ఎన్నికల ప్రచారం చేపట్టారు. వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని వెడ్డెపల్లి ఎన్‌క్లేవ్‌లో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కాలనీవాసులను కోరారు. ఉదయం చందానగర్‌లోని పిజెఆర్ స్టేడియంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని నూతనంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి కండువాతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జగదీశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు అవినీతి బిఆర్‌ఎస్‌ను ఇంటికి పంపించి, సం క్షేమ కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకువచ్చేందుకు ఎదురు చూస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మేనిఫెస్టోలో ప్రకటించిన సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు.

# బిఆర్‌ఎస్ ద్వారానే కూకట్‌పల్లిలో గణనీయంగా అభివృద్ధి

**ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు**



కూకట్‌పల్లి, నవంబర్ 25, ప్రభాతవార్త : ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన అభివృద్ధి పనులే కూకట్‌పల్లి నియోజకవర్గంలో బిఆర్‌ఎస్‌ను గెలిపిస్తాయని కూకట్‌పల్లి నియోజకవర్గం బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. బిఆర్‌ఎస్ హయాంలోనే కూకట్‌పల్లి ప్రాంతం గణనీయంగా అభివృద్ధి సాధించిందని మాధవరం పేర్కొన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధి లోని పలు డివిజన్‌లలో శనివారం జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్రం ఏర్పడి బిఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాతనే కూకట్‌పల్లి ప్రాంతం శరవేగంగా అభివృద్ధి సాధించిందన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌లలో మౌలిక సదుపాయాలతో పాటు రోడ్ల విస్తరణ, పార్కులు, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ మరింత మెరుగుపడిందన్నారు. కూకట్‌పల్లి ప్రాంత ప్రజలు అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో తనను గెలిపిస్తే కూకట్‌పల్లి ప్రాంతాన్ని మరింత అభివృద్ధి దిశవైపు తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ కౌన్సిలర్ గంధం చంద్రశేఖర్, కెపిహెచ్‌బికి చెందిన కళ్యాణి ఆధ్వర్యంలో 50మంది బిజెపి కార్యకర్తలు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో బిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కృష్ణారావు పార్టీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.




బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న అంజన్‌కుమార్ యాదవ్

# అన్ని వర్గాలకు న్యాయం చేసేది కాంగ్రెస్ మాత్రమే

**ముషీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి అంజన్‌కుమార్ యాదవ్**

**ముషీరాబాద్..** అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కాంగ్రెస్ పార్టీ ముషీరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి అంజన్‌కుమార్ యాదవ్ స్పష్టం చేశారు. శనివారం గాంధీనగర్‌లోని హరిహర కళాక్షేత్రంలో నిర్వహించిన బ్రాహ్మణ ఆత్మీయ సమేళనంకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అంజన్‌కుమార్ మాట్లాడుతూ బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పరిష్కరిస్తామని, బ్రాహ్మణులను అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. పీవీ నరసింహారావు వంటి బ్రాహ్మణ అగ్ర నేతను ప్రధానమంత్రిని చేసిన ఘనత కాంగ్రెస్‌దేనని గుర్తు చేశారు. బ్రాహ్మణులకు అండగా ఉండే కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఏసీపీ చంద్రమౌళి, ద్రోణం రాజు రవికుమార్, సి.ఎల్.నరసింహారావు, ఆకెళ్ల రవికుమార్, జి.నిర్మలాదేవి, అయ్యగారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే**

**ముషీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి అంజన్‌కుమార్ యాదవ్**

తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ముషీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి అంజన్‌కుమార్ యాదవ్ అన్నారు. శనివారం ముషీరాబాద్ బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు అంజన్‌కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం అంజన్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తప్ప తెలంగాణ అమర వీరుల ఆకాంక్షలు నెరవేరవని అన్నారు. బీఆర్‌ఎస్ పాలనలో పేదలకు ఎక్కడా న్యాయం జరగటం లేదని, కాంగ్రెస్ పార్టీ వస్తే పేదల బతుకులు బాగుపడతాయని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారమే లక్ష్యంగా ఐక్యంగా పనిచేద్దా మని పి లుపునిచ్చారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో లింగాల శ్రీకాంత్, సీహెచ్ మహేందర్, శ్యాంసుందర్, ఏ.శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.

# కెసిఆర్ కల్లబొల్లి మాటలు నమ్మేవారు లేరు

**మార్పు కావాలి.. కాంగ్రెస్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారు : బండి రమేష్**



ప్రచారంలో పాల్గొన్న బండి రమేష్

మూసాపేట, నవంబర్ 25, ప్రభాతవార్త : మార్పు కావాలి.. కాంగ్రెస్ రావాలి అని ప్రజలు అంటున్నారని కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ పేర్కొన్నారు. శనివారం బాలాజీనగర్ డివిజన్‌లో బండి రమేష్ పార్టీ శ్రేణులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిదేళ్ల క్రితం తెలంగాణ ఏర్పడటానికి దారితీసిన అతి ముఖ్యమైన కారణాలలో ఒకటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భాగమైన ఇతర ప్రాంతాలలో ఆర్థికాభివృద్ధిని అందించాల్సిన అవసరం అభివృద్ధి అంతా హైదరాబాద్ లోనే కేంద్రీకృతమైందన్న భావన తెలంగాణగా మారిన జిల్లాల్లో బలంగా, విస్తృతంగా ఉండేదన్నారు. హైదరాబాద్ నగరంలో 1960ల నాటికే ప్రభుత్వ పెట్టుబడులు భారీగా లాభపడ్డాయి. ఇది 1980ల చివరలో ప్రైవేట్ పెట్టుబడి వృద్ధిని ప్రేరేపించింది. కొత్త రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి, పెట్టుబడులు, ఉపాధిలో అత్యధిక పెరుగుదల హైదరాబాద్, చుట్ట ప్రక్కల 2004-2009 కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ఔటర్ రింగ్‌రోడ్ అంచుకు మాత్రమే పరిమితమైంది. కెసిఆర్, కెటిఆర్‌లు తెరపైకి రాకముందే హైదరాబాద్‌ను ఐటీ గమ్యస్థానంగా మార్చేందుకు పునాదులుపడ్డాయన్నారు. తెలంగాణకు కాంగ్రెస్ పార్టీ అధినేత తల్లి సోనియా గాంధీ ఇచ్చిన మేనిఫెస్టో ఇది మా హామీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్రతాప్‌రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ రాజ్‌పుత్, లక్ష్మణ్, ప్రకాస్, నర్సింహా, యూత్ నాయకులు, మహిళల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నా బలం, బలగం అంతా రాజేంద్రనగర్ ప్రజలే : ప్రకాశ్‌గౌడ్

**పగటి కలలు కంటున్న ప్రతిపక్ష పార్టీల నేతలు**

**అభివృద్ధిని చూసి అండగా నిలబడుతున్న జనం**



రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రచారం చేస్తున్న బిఆర్‌ఎస్ అభ్యర్థి ప్రకాశ్‌గౌడ్

నార్సింగి, నవంబర్ 25 ప్రభాతవార్త : నా బలం, బలగం అంతా రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలేనని ఎమ్మెల్యే, బిఆర్‌ఎస్ అభ్యర్థి టి.ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. శనివారం రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి జోరుగా ప్రచారం, రోడ్‌షోలు, ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ తొమ్మిదిన్నరేళ్ల బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పతకాలకు ఆకర్షితులై బిజెపి, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బిజెపిలో చేరుతున్నారని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పతకాలను ఇచ్చామని, ఆసరా పింఛన్లు, కళ్యాణలక్ష్మీ/షాదీ ముబారక్, కేసీఆర్ కిట్లు, రైతు బంధు, రైతు భీమా, ఇంటింటికి సురక్షితమైన మంచినీటి సరఫరా వంటివి ప్రతీ కుటుంబానికి చేరాయన్నారు. సంక్షేమ ఫలాలు పొందిన ప్రతీ ఒక్కరూ కారు గుర్తుకే గుద్దుతామని డిసైడ్ అయ్యారని తెలిపారు. ఇన్నాళ్లు ఇళ్లల్లో పడుకున్న ప్రతిపక్ష పార్టీలు, ఓట్ల బిక్షగాళ్లు ఇప్పుడు వచ్చి మాకే ఓట్లేయాలని అడిగితే ప్రజలు ఎలా నమ్ముతారని, ఏనాడైనా ప్రజల ఇబ్బందులు పరిష్కరించాలని ధర్నాలు చేశారా? ఉద్యమాలు చేశారా? ఎలా వీరికి ఓట్లు వేస్తారని ప్రశ్నించారు. ఈ ప్రచారంలో సీనియర్ నేతలు తలారి మల్లేష్, పి.చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్.నర్సిహ్మా, కె.రామకృష్ణారెడ్డి బండ్లగూడ కార్పోరేషన్ మేయర్ మహేందర్‌గౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి, కార్పోరేటర్లు చంద్రశేఖర్, పద్మ, సంతోషిరెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, పద్మావతి యాదవ్, లతాగౌడ్, మాలతీ నాగరాజు, సాగర్‌గౌడ్, అస్లాం, నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ రేఖ యాదగిరి, వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, కౌన్సిలర్లు శివారెడ్డి, పత్తి శ్రీకాంత్, అరుణజ్యోతి, ఉషారాణి, సునీత గణేష్, విజిత ప్రశాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ అభివృద్ధి ప్రధాత కెపి వివేకానందకు మద్దతు



వివేకానందకు మద్దతు తెలుపుతున్న సంఘం సభ్యులు

పేట్‌బషీరాబాద్, నవంబర్ 25, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాసం కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో గత తొమ్మిదేళ్ళ కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధికి మద్దతుగా బిఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కెపి వివేకానంద అభ్యర్థిత్వానికి బలపరుస్తూ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం ఏకగ్రీవ తీర్మాణం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధిలో ప్రజలంతా బిఆర్‌ఎస్ పార్టీకి మద్దతుగా నిలవడం సంతోషంగా ఉందన్నారు. ప్రజా సంక్షేమం కోసం పనిచేసే బిఆర్‌ఎస్ పార్టీని నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో మూడవ నంబర్‌పై ఓటు వేసి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయానందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా, ఉపాధ్యక్షులు మహేంద్ర గుప్తా, ప్రధాన కార్యదర్శి మైలాపురం కృష్ణయ్య గుప్తా, శ్రీనివాస్ గుప్తా, శ్రీనివాస్‌శెట్టి, పాండు గుప్తా, బలరాంశెట్టి గుప్తా, అశోక్ కుమార్ గుప్తా, నరసింహులు గుప్తా, శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

**అభివృద్ధికి అందరూ మద్దతు పలకాలి : ఎమ్మెల్యే కెపి వివేకానంద**

129 సూరారం డివిజన్‌లో శుక్రవారం రాత్రి జరిగిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కెపి వివేకానంద హాజరయ్యారు. శ్రీరామ్ కాలనీకి చెందిన కె.శివరాం రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 50మంది యువకులు ఎమ్మెల్యే కెపి వివేకానంద సమక్షంలో బిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. చెకిత్, తెజేష్, నితిన్, వసంత్, సంతోష్, గణేస్, వినయ్, ప్రేమ్, అజయ్, నితిన్‌రెడ్డి, రాకేష్, సాకేత్, చైతన్య, అక్షయ్, వంశీ, శివ, ధీరజ్, శశాంక్‌లతోపాటు 50మంది బిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలికిన సోషలిస్టు పార్టీ



సమావేశంలో మాట్లాడుతున్న పురుషోత్తం

సైఫాబాద్, నవంబరు 25 ప్రభాతవార్త: దోపిడి, మనువాద, ప్రజా వ్యతిరేక, నియంత పార్టీలైన బిజెపి, బిఆర్‌ఎస్, ఎంఐఎంలను అసెంబ్లీ ఎన్నికల్లో చిత్తుగా ఓడించేందుకు కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణంగా మద్దతు ఇస్తున్నామని సోషలిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్‌పిఐ) రాష్ట్ర కార్యవర్గం ప్రకటించింది. ఈ మేరకు శనివారం నాడిక్కడ సోషలిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గం అత్యవసరంగా సమావేశమై పై నిర్ణయిం తీసుకుందని పార్టీ ప్రధాన కార్యదర్శి బోద్రమోని పురుషోత్తం చెప్పారు. ఈ ఎన్నికల్లో బిజెపి, బిఆర్‌ఎస్ డబ్బు లు, మద్యం పంచకుండా ఎన్నికల్లో గెలవాలని ఆయన సవాల్ విసిరారు. కామారెడ్డి, గజ్వేల్ నియోజక వర్గాల్లో పోటి చేస్తున్న బిజెపి, బిఆర్‌ఎస్ అభ్యర్థుల గెలుపుకోసం ఓటుకు పదివేలు ఇస్తామని ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. ఈ రకంగా ఓట్లను వ్యాపారంగా చేయడం ఇదేక్కడి ప్రజాస్వామ్యమని, ప్రజాస్వామ్యం పేరు చెప్పుకునే అర్హత ఈ పార్టీలకు లేదని స్పష్టం చేశారు. డబ్బు, మద్యం పంపిణి రాజకీయాలపై ఇప్పటి వరకు ఎన్నికల కమిషన్ సరైన స్పందన చూపించడం లేదని ప్రేక్షక పాత్ర వహిస్తున్నదన్నారు. ఈ విధానం ఇలాగే కొనసాగితే ఎన్నికల వ్యవస్థ కుప్పకూలడానికి ఎన్నికల కమిషన్‌యే బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. ఎన్నికల్లో డబ్బులు, మద్యం పంపిణి చేయడం లేదని, బిజెపి, బిఆర్‌ఎస్ అభ్యర్థులు తెలంగాణ అమర వీరుల స్థూపం వద్దగాని, అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రమాణం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# బైక్ ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ అభ్యర్థి కొలన్ హన్మంత్‌రెడ్డి



రోడ్‌షోలో పాల్గొన్న హన్మంత్‌రెడ్డి

నిజాంపేట్, నవంబర్ 25, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం బాచుపల్లి పోలీస్ స్టేషన్ నుండి పెద్దఎత్తున 500 మందితో బైక్ ర్యాలీ రోడ్‌షోను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి కొలన్ హన్మంత్‌రెడ్డి ప్రారంభించారు. కౌలస్య కాలనీ మీదుగా బాచుపల్లి అంబేద్కర్ కాలనీ వద్ద ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మీ సంపూర్ణ మద్దతు కాంగ్రెస్ పార్టీకి తెలపాలని కోరారు. మీ సమస్యలన్నింటిని కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే పరిష్కరిస్తానని హామి ఇచ్చారు. అనంతరం రాజీవ్‌గాంధీ నగర్ మీదుగా సాయినగర్ కాలనీ చేరుకుని అక్కడ మాట్లాడుతూ బిఆర్‌ఎస్ ప్రభుత్వ నిరంకుశ పాలనను ప్రజలకు వివరిస్తూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జీవనోపాధి పేదలకు అత్యుత్తమ బహుమతి: అనీష్‌కుమార్ శర్మ



వివిధ పనిముట్ల అందుకున్న చిరువ్యాపారులు

హైదరాబాద్, నవంబర్ 25,ప్రభాతవార్త: జీవనోపాధి అనేది ఎవరికైనా ఇవ్వగలిగే అత్తుత్తమ బహుమతి అని గ్రాండ్ లాడ్జ్ ఆఫ్ ఇండియా గ్రాండ్ మాస్టర్ ఫ్రీమేసన్స్ హెడ్ అనీష్‌కుమార్ శర్మ అన్నారు. ఈమేరకు బారాదరిలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ వృత్తులనుంచి వచ్చిన చిరువ్యాపారులకు, వృత్తిదారులకు, మెరుగైన సంపాదన కోసం పనిముట్లు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తు చేసుకున్న 683మందిలో ఉద్యోగానికి సరైన సాధనాలు లేని 50మంది ప్రతిభావంతులను ఎంపిక చేసినట్లు తెలిపారు. అందులో ముఖ్యంగా టిఫిన్‌సెంటర్ మెటీరియల్, ఐరన్ బాక్సులు, కుట్టుమిషన్లు, పికో మెషిన్లు, కార్పెంటర్లు, ఎలక్ట్రిషియన్లు, స్కూటర్ మెకానిక్‌లు, బార్బర్, దోబిలకు పనిముట్లు అందజేశారు. ఈకార్యక్రమంలో మెసోనిక్ ప్రముఖులు,సభ్యులు జానకి రామ్‌శర్మ, పిఎస్ మూర్తి, రాఖీకంకారి తదితరులు పాల్గొన్నారు.

# డిబిపి అభ్యర్థులకే మాలమహానాడు మద్దతు

**మాలమహానాడు జాతీయాధ్యక్షుడు డా. విఎల్.రాజు**




డిబిపి జాతీయాధ్యక్షుడు కృష్ణస్వరూప్‌కు తమ మద్ధతు తెలుపుతున్న మాలమహానాడు అధినేతలు రాజు, విజయ్‌కుమార్, రావు తదితరులు

నాంపల్లి, నవంబరు 25 ప్రభాతవార్త : అసెంబ్లీ ఎన్నికల్లో దళిత బహుజన పార్టీ డిబిపి అభ్యర్థులకే మాలమహానాడు జాతీయాధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది డా. వి.ఎల్.రాజు, ఉపాధ్యక్షుడు జె.విజయకుమార్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జె.ఎన్.రావులు డిబిపి వ్యవస్థాపక అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణ స్వరూప్‌ను తమ సంపూర్ణ మద్ధతును తెలిపి, గత పాతికేళ్లుగా ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా బలమైన గళం వినిపిస్తున్నందుకు మాలలు కృష్ణస్వరూప్‌కు మద్ధతుగా ఉన్నారన్నారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా మాలల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన దోపిడీ కులాల పార్టీలకు వ్యతిరేకంగా పెద్దయెత్తున పోరాటం చేస్తామని మాలమహానాడు నేతలు ప్రకటించారు. ఈ సందర్భంగా వడ్లమూరి కృష్ణస్వరూప్ దళిత విచ్ఛిన్నం చర్యలకు వ్యతిరేకంగా, దళితుల రాజ్యాధికారం సాధన కోసం డిబిపి రాజకీయ పోరాటం చేస్తుందని తమకు మద్దతు తెలిపిన మాలమహానాడు అధినేతలకు అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షుడు ఎం.ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో జీవించాలి : జంపనప్రతాప్



కంటోన్మెంట్,నవంబర్ 25 ప్రభాతవార్త: ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో జీవించాలని కంటోన్మెంట్‌లో బిఆర్‌ఎస్ అభ్యర్థి శ్రీగణేష్ విజయం సాధించాలని అమ్మవారిని వేడుకున్నట్లు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. 1వ వార్డు బోయిన్‌పల్లిలో ప్ర సిద్ధిగాంచిన ఏడుగుళ్ల దుర్గా భవానీ ఆలయ 75వ వార్షికోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు వెంకటేశ్, మీనా భాస్కర్, ముఖేశ్, విఠలయ్య పాల్గొన్నారు. అనంతరం పేదలకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని జంపనప్రతాప్ ప్రారంభించారు.

# విద్యార్థుల ఉన్నతికి ప్రోత్సాహం అవసరం : డా.బి లక్ష్మీకాంతం




వార్షికోత్సవ వేడుకల్లో విద్యార్థుల ప్రదర్శన

హైదరాబాద్,నవంబర్ 25,ప్రభాతవార్త: విద్యార్థులు ఉన్నతస్థానానికి ఎదగడానికి ప్రోత్సాహం అవసరమని డా.బి లక్ష్మీకాంతం అన్నారు. ఈమేరకు శనివారం దిక్రీక్ ప్లానెట్ స్కూల్ ఆర్బిట్ క్యాంపస్ ఆవరణంలో వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.దీనికి దీనికి లక్ష్మీకాంతంతోపాటు విద్యాసంస్థల చైర్మన్ బొల్లినేని శీనయ్య, వైస్ చైర్మన్ పాండురంగాచారి, ఫౌండర్ డైరెక్టర్ ఈదులగంటి ప్రసాద్ హెడ్ జయశ్రీనాయర్ తదితరులు హాజరయ్యారు. ఈసందర్భంగా ముఖ్యఅతిధి లక్ష్మీకాంతం విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూత,భవిష్యత్ వర్తమాన కాలాల గురించి వ్యక్తిగతంగా భవిష్యత్‌లోనూ ఉన్నత స్థానానికి ఎదగడానికి ఎంతో ప్రోత్సాహాన్ని అందించాలన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు నీటివినియోగంపై చేసిన నృత్యప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది.

# కళాసమ్రాట్ రంగారావుకు కల్చరల్ ఐకాన్ పురస్కార ప్రదానం

రవీంద్రభారతి, నవంబరు 25 ప్రభాతవార్త : గత 48 ఏళ్లుగా కళారంగానికే తన జీవితాన్ని అంకితం చేస్తూ ఎన్నో కళాప్రదర్శనలను ఏర్పాటుచేసి కళలు, కళాకారులను ప్రోత్సహిస్తూ కళలను విశ్వవ్యాప్తం చేసేందుకు తనవంతు ఇతోధిక కృషిచేస్తున్న కళాసమ్రాట్ పొత్తూరి రంగారావును సీల్‌వెల్ కార్పొరేషన్ సీఎండి బండారు సుబ్బారావు, శృతిలయ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక కార్యదర్శి, ప్రముఖ గాయని ఆమని సంయుక్త అధ్వర్యంలో రవీంద్రభారతిలో జరిగిన సీల్‌వెల్ సినీసుస్వారాలు శీర్షికన శ్రీ షిర్డీ, సత్యసాయిబాబాల జన్మదినోత్స వాలను పురస్కారించుకొని సీల్‌వెల్ సినీసుస్వారాలు శీర్షికన జరిగిన భక్తిసంగీతం, భక్తిగీతాల ఆలాపాన కార్యక్రమంలో కళాసమ్రాట్ పొత్తూరి రంగారావును అతిథులుగా విచ్చేసిన తెలం గాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కోలేటి దామోదర్‌గుప్తా, విరూపాక్షస్వామి, డా. కృష్ణకుమారి, గౌరవ అతిథులు డా. మహ్మద్‌రఫీ, లంక లక్ష్మీనారాయణ, డా. కుసుమ భోగరాజు, బొప్పన నరసింహారావు (బుజ్జి), ఆమని తదితరులతో కలిసి ఘనంగా సత్కరించి వెండి కిరీటం ధరింపజేసి కల్చరల్ ఐకాన్ పురస్కారాన్ని ప్రదానంచేసి ఎంతగానో అభినందిం చారు.



నిజాంపేట్‌లో నిర్వహించిన బైక్ ర్యాలీలో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్

**IN THE COURT OF THE HON'BLE MACT-CUM-XI ADDITIONAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT, AT: L.B. NAGAR**
**O.P.NO. 85 OF 2022**

BETWEEN:
**CHERUKU BIKSHAM** ...PETITIONER
AND
**CHAITANYA KOPPOLU And Others** ...RESPONDENTS

To
**R-1 MRS.CHAITANYA KOPPOLU,** C/o K.Sudarshan Chary, Aged about 38 years, Occ: Owner of Vehicle No.TS 07 GF 3794, R/o H.No.11-13-776, Plot No.89, Road No.4, Green Hills Colony, Kothapet, R.R. District-500 035.

**NOTICE**

It submitted that the Petitioner had filed the above O.P. under Section 166 of the M.V.Act, 1989 and Rule 475/IB of A.P.M.V.Rules, 1989 against the Respondents including you for compensation due to injuries sustained by him in motor vehicle accident. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above OP and the matter is posted to **07.12.2022 at 10.30 a.m.** Therefore you may appear before the Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law.
Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
**Sd/- Y. SRINIVAS GUPTA**
**Advocate**
3-4-141/11, Dolphiniane, Barkatpura, Hyderabad.

**IN THE COURT OF THE HON'BLE I SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD.**
**E.P. No: 21 OF 2019**
**IN**
**AA.CF NO: 51 OF 2014**

Between:
**M/s Kapil Chits (Hyd) Pvt. Ltd.**
L.B.NAGAR BRANCH, FDT05P-49 ....Decree Holder
AND
**Mr. Y. RAJESH VARMA & Others** ... Judgment-Debtors

To,
JDR NO:2 Mr. L.Rama Prasad, S/o. L.Narayana Rao, aged about 45 years, Occ:Asst. Mach Man, O/o. EMP. No. 60054, Machine Operating Department, Ushodaya Publications, A Divion Of Ushodaya Enterprises Pvt. Ltd., Ramanthpur, Hyderabad.

Whereas the above named Decree Holder has instituted a Execution Petition against you for recovery of money of **Rs.4,42,147/-** You are hereby summoned to appear in the above court in person or by an advocate duly instructed **on the 06-12-2023 at 10.30.** AM failing which the matter will be decided exparte in accordance with law.
By order of the court.

**V.V.L. SUJATHA,**
**J.SRINIVAS REDDY,**
**K. VIJAYENDER REDDY,**
**B. SRIHARI, C. SHOBHA RANI,**
**P. DAYAKER Advocate's**
**Hyderabad.**

**IN THE COURT OF HON'BLE III SENIOR CIVIL JUDGE, C.C.C., AT: SECUNDERABAD**
**I. A. No. 1314 of 2023 IN**
**O. P. No. 27 of 2023**

Between:
**Mr. Raman Ambaji Rao Chutke** ...Petitioner
AND
**1. The Chief Manager,** Canara Bank, AOC Centre Branch, Trimulgherry, Secunderabad.
**2. The Chief Manager,** Bank of India, Vasavi Nagar Branch, Trimulgherry Kharkhana, Sec'bad.
**3. The Chief Manager,** Punjab National Bank, Lal Bazar Branch, Secunderabad. TS
**4. All Concerned** ...Respondents

To,
**ALL CONCERNED (R4)**

Please take notice that, the Petitioner have filed the above OP for declaration, to declare them as Legal Heirs of Late **Vajra Raman Chutke** and the same is posted for appearance. That, the Hon'ble Court was pleased to order summons, through publication inviting General Public, those who have any objections on the same subject. That, If any one has any objection/s, they may appear before the Hon'ble Court on **18.12.2023** at 10.30 AM, If fail to attend/ appear in person or there upon their Advocate before the above Hon'ble Court on that day the matter will be heard and decided in absence.

**( By order of the Hon'ble Court )**
Sd/- **K. SANTHANAM IYENGAR,**
Advocates,
Plot No. 11, Laxmi Nilayam, Samrat Colony, West Marredpally, Secunderabad.

## బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

**-బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుందరి అనిల్**



రాంపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేవేళ్ళ ఎంపీ రంజిత్‌రెడ్డి సమక్షంలో చేరిన పలువురు నాయకులు

**కోట్‌పల్లి, నవంబరు 25, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో వికారాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కోట్‌పల్లి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుందరి అనిల్ అన్నారు. శనివారం కోట్‌పల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటి వెళ్ళి బీఆర్ఎస్ పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేవేళ్ళ ఎంపీ రంజిత్‌రెడ్డి సమక్షంలో చేరిన గుట్టమీద నర్సిములు, 15, మంది నాయకులను బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధు అధ్యక్షులు సత్యం, మోత్కుపల్లి మాజీ ఎంపీటీసీ మల్లేశం, నాయకులు రాజు, పుల్‌మద్ది నర్సిములు, మహేందర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే నిరుపేదల అభివృద్ధి



ప్రసాద్‌కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బస్వపూర్ బీఆర్ఎస్, బీజేపీ కార్యకర్తలు

**బంట్వారం, నవంబరు 23, (ప్రభాతవార్త) :** రాష్ట్రంలో కాంగ్రెస్‌తోనే నిరుపేదల అభివృద్ధి అవుతుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంగమేశ్వర్, మాజీ సర్పంచ్ రాధాకృష్ణగౌడ్‌లు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని రొంనల్లి గ్రామంలో కాంగ్రెస్ ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గ్యారంటీలైన అభయ హస్తం, ఉద్యోగాలు, ఉచిత బస్ ప్రయాణం, ప్రతి ఇంటికి 200 యునిట్‌ల ఉచిత విద్యుత్ లాంటివి అందిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ సీనియర్ నాయకులు ఎస్సి సెల్ అద్యక్షుడు వెంకటేశం, బాల్‌రాజ్, మారెపల్లి రాజు పాన్గోన్నారు.

**కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్, బీజేపీ కార్యకర్తలు......**

మండల పరిదిలోని బస్వపూర్ గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్, బీజేపీ కార్యకర్తలు, యువకులు శనివారం మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ సమక్షంలో వికారాబాద్‌లోని తన నివాసంలో ఖండువలు కప్పుకొని కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ గెలుపు కొరకు పట్టుదలతో పని చేయాలని, పని చేసిన వారికి మంచి గుర్తింపు ఉంటుందని హామి ఇచ్చారు.

## బీఆర్ఎస్ పథకాలతో పెరుగుతున్న ఆదరణ



పార్టీ ఖండువ కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్నా మండల వర్కింగ్ ప్రెపిడెంట్ దుర్గంచెర్వు మల్లేషం

**బంట్వారం, నవంబరు 25, (ప్రభాతవార్త) :** రోజు రోజుకు మండలంలో బీఆర్ఎస్‌కు ఆదరణ పెరుగుతుందని, ఇందుకు పార్టీమెనిఫెస్టో, ఇతర పథకాలతోనేనని మాజీ మార్కెట్ కమిటి చైర్మేన్, మండల వర్కింగ్ ప్రెపిడెంట్ దుర్గం చెర్వు మల్లేషం పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం అనంతరం ఎర్రరామదాసు, సందపూరం శ్రీశైలం తదిదరులు బీఆర్ఎస్ ఖండువలు కప్పుకుని ఆయన ఆద్వర్యం పార్టీలో చేరారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ... కేసీఆర్ ప్రభుత్వం తెచ్చిన పథకాలు దేశంలో ఎక్కడ లేవన్నారు. దీంతో ప్రజలు స్వచ్చందంగా పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. పక్కాగా మూడవసారి కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బిజెపి నాయకులు



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

**ధారూర్ నవంబరు25, ప్రభాతవార్త :** ధారూర్ మండల పరిధిలోని నాగారం, కుమ్మరిపల్లి, ఏబ్బనూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్, బిజెపి నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సమక్షంలో పిఎసిఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాభీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ...కెసిఆర్ అద్భుతమైన పాలన, రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితుమై బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఓబ్యా నాయక్, మల్లేష్ గౌడ్, నరేష్ గౌడ్, అభిషేక్, వెంకటేష్, అరుణ్ నాయక్, పవన్ నాయక్, రాహుల్ నాయక్, మోహన్ నాయక్, మంగళి అనిల్, చాకలి బందప్ప, పాల్గొన్నారు.

## జోరుగా హస్తం ప్రచారం

**బషీరాబాద్ నవంబరు25, ప్రభాతవార్త :** గ్రామాలలో హస్తం గుర్తు ప్రచారం జోరందుకుంది. బషీరాబాద్ మండల పరిధిలోని జలాల్ పూర్ గ్రామంలో శనివారం కాంగ్రెస్ నాయకులు గడప గడపకు ప్రచారం కొనసాగించారు. ఈ ప్రచారంలో హస్తం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగేష్ యాదవ్, రామ్ ప్రసాద్, సతీష్, శ్రీను, బాలయ్య, తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్ దోపిడి పాలనను అంతమొందించాలి : బుయ్యని మనోహార్‌రెడ్డి



ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహిస్తున్న మనోహార్‌రెడ్డి

**తాండూరు, నవంబరు 25, ప్రభాతవార్త :** బీఆర్ఎస్ పార్టీ దోపిడి పాలనను అంతమొందించాలని.. తాండూరులో బీఆర్ఎస్ అభ్యర్థి ఫైలెట్ రోహిత్‌రెడ్డిని తరిమికొట్టాలని కాంగ్రెస్ అభ్యర్థి బుయ్యని మనోహార్‌రెడ్డి పిలుపునిచ్చారు. గత తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలన అంతా అవినీతి మయంగా మారిందని... కాంగ్రెస్ హాయాంలోనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగాయని గుర్తుచేశారు. కాంగ్రెస్ హయాంలో నిరుపేదలకు ఇండ్లు, సాగు నీటి ప్రాజెక్టులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. శనివారం తాండూరు మున్సిపల్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని మల్‌రెడ్డిపల్లి, ఇందిరానగర్, హమాలీబస్తీ, గుండుపీర్లుతో పాటు సాయిపూర్ ప్రాంతంలోని పలు వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థి మనోహార్‌రెడ్డి గడప గడపకు తిరుగుతూ ప్రచారం చేశారు. కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన 6గ్యారెంటీ పథకాలపై ఆయా వార్డులలో ప్రజలకు అవగాహన కల్పించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మహిళలు, వృద్దుల ఆశీర్వాదాలు తీసుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అవినీతి.. గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి, సంక్షేమంపై నాయకులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మనోహార్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ హాయాంలోనే నిరుపేదలకు ఇండ్లు, ఉపాధి కల్పించడంతో పాటు వ్యవసాయానికి సంబంధించి నీటి ప్రాజెక్టులను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. తాండూరు ప్రజలు అరాచక పాలనను అంతమొందించాలని.. బీఆర్ఎస్‌కు గుణపాఠం చెప్పాలని, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సంపత్‌కుమార్, సర్దార్ ఖాన్, మాజీ డిపిసి సభ్యులు పట్లోళ్ల నర్సింలు, మాజీ వైస్ చైర్‌పర్సన్, కౌన్సిలర్ రత్నమాల, కౌన్సిలర్లు పట్లోళ్ల నీరజా మధుబాల, భీంసింగ్, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్, మాజీ పట్టణ అధ్యక్షులు ప్రభాకర్‌గౌడ్, నాయకులు, బాల్‌రెడ్డి, బంటు వేణు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రిని ముచ్చటగా మూడవసారి సాగనంపడం ఖాయం

**-వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్**



టేకులపల్లి గ్రామంలో ఎద్దులపై పర్యాటించిన వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

**కోట్‌పల్లి నవంబరు 25, ప్రభాతవార్త;** రెండు సార్లు ఓడిపోయినా కుడా సోయిలేకుండా...బీఆర్ఎస్ నాయకులపై బెదిరింపులు దబాయిస్తున్న మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ మూడవసారి సాగనంపడం ఖాయమని వికారాబాద్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే మెతుకు అనంద్ అన్నారు. శనివారం మోమిన్‌పేట్ మండల పరిధిలోని టేకులపల్లి, మక్తతాండ, సుద్దోడుక తాండ, బాల్‌రెడ్డి గూడ, చీమలదరి, గ్రామాలల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా అయన పర్యాటించారు. ఈసందర్బంగా అయన మాట్లాడుతూ. మనకు మనకు గొడవలు పెట్టి రాక్షసుడిలా శునకానందం పొందే మనోడు కాని మాజీని మన ఇలాకాలో నుండి తరమెద్దామన్నారు. సిజన్‌కు ఒక్కసారి వచ్చే గంగిరెద్దుల్లాంటి రాజకీయ టూరిస్టులకు ఇకపై మన వికారాబాద్ నియోజకవర్గంలో స్థానం లేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగనే నియోజకవర్గంలో ఉన్న ప్రతి దళిత కుటుంబానికి దళితబంధు, పథకం వర్తింపజేయడం జరుగుతుందన్నారు. గతంలో కాంగ్రెస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదన్నారు. అలాగే గ్రామాలల్లో ఒక్కప్పుడు మంచినీరు లేక నానా అవస్థలు పడ్డరోజులు మనకు తెలుసని అదే బీఆర్ఎస్ ప్రభుత్వం రాగనే ప్రతి ఇంటింటికి మిషన్ భగీరథ పథకం ద్వారా మంచినీరు ఇవ్వడం జరిగిందన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకోచ్చిన ఘనత ఒక కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. మొదటి సంఖ్యలో ఉన్న కారు గుర్తుకు ఓటు వేసి భారీ మోజార్టీతో గెలిపించాలని ఓటర్లు కోరారు, ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఫార్మాసిటీని రద్దు చేస్తాం



మీర్ఖాన్‌పేట గ్రామంలో కాంగ్రేస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో తీన్మార్ మల్లన్న, కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి

**కందుకూరు, నవంబర్ 25, ప్రభాతవార్త:** అవినీతి అక్రమాల నాలన అంతం కావాలంటే బిఆర్ఎస్ పార్టీకి చరమగీతం పాడాలని ప్రజల అశలు అశయాలు నెరవేరాలంటే కాంగ్రెస్ పార్టీ రావాలని ప్రజలంతా ఎదురు చూస్తున్నారని కాంగ్రెస్ పార్టీ వస్తే ఫార్మీసిటీ ని రద్దుచేసి ప్రజల వద్దనుండి తీసుకున్న భూములను రైతులకే తిరిగి అప్పగిస్తామని కాంగ్రెస్ పార్టీ స్టార్ కాంపేనర్ తీన్మార్ మల్లన్న పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో బాగంగా శనివారం మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రేస్ అభ్యర్తి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డికి మద్దతుగా మండల పరిధిలోని మీర్ఖాన్‌పేట గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతు తెలంగాణ ప్రజలు పడుతున్న బాదలను తీర్చడానికి కాంగ్రేస్ అధినేత్రి సోనియాగాంది ప్రత్యేక తెలంగాణ ఇస్తే మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ (టిఆర్ఎస్) అధినేత కెసిఆర్ తెలంగాణ సర్వనాషనం అయ్యిందని కల్వకుంట్ల కుటుంబం బాగుపడిందన్నారు. పార్మా భూమలు కోల్పోయిన వారి భూములు తిరితి వారికే ఇవ్వడం జరుగుతుందని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అందజేసి పేదల కష్టాలు తీరాస్తుందని కాంగ్రెస్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అభ్యర్తి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి తోపాటు నాయకులు ఏనుగు జంగారెడ్డి, మల్లేష్ యాదవ్, క్రిష్ణానాయక్, కప్పాటిపాండురంగారెడ్డి, క్రిష్ణరాంభూపాల్ రెడ్డి, డి నర్సింహ్మా, వెంకటేష్, శకుంతలమ్మ, మదన్‌పాల్‌రెడ్డి, జగదీష్, జంగయ్య, కాశిమల్లయ్యతో పాటు అయా గ్రామాల నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అబద్దాల పాలన చేస్తున్న బిఆర్ఎస్, బిజెపిలను ఓడించాలి

**-జాగో తెలంగాణ రాష్ట్ర కన్వీనర్, విశ్రాంత ఐఏఎస్ ఆకునూరి మురళి**




మొయినాబాద్, చేవెళ్లలో జరిగిన జాగో తెలంగాణ బస్సు యాత్ర సభలో ప్రసంగిస్తున్న జాగో తెలంగాణ రాష్ట్ర కన్వీనర్, విశ్రాంత ఐఏఎస్ ఆకునూరి మురళి

**మొయినాబాద్, నవంబర్ 25 ప్రభాతవార్త:** అసమర్థ, అహంకార, అబద్దాలతో పాటు మత విద్వేష, ఫాసిస్టు పాలన సాగిస్తున్న మోడీ సర్కారును, అవినీతి నియంతృత్వ పాలన సాగిస్తున్న కెసిఆర్‌ను ఓడించాలని జాగో తెలంగాణ రాష్ట్ర కన్వీనర్, విశ్రాంత ఐఏఎస్ ఆకునూరి మురళి పిలుపునిచ్చారు. జాగో తెలంగాణ బస్సు యాత్ర 23వ రోజు శనివారం మొయినాబాద్, చేవెళ్లలో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో మురళి మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలను వేల కోట్ల కుంభకోణాలతో కెసిఆర్ కుటుంబం తన్నుకుపోయిందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ పేరిట అడ్డు అదుపులేని అవవినీతి జరిగిందని అన్నారు. అవినీతి కారణంగానే ప్రాజెక్టు కుంగుబాటుకు గురైందని అన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ నాశనమైందని, కార్మికుల బతుకులు చితికిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు బందు వల్ల రైతులు కాని రైతుల జేబులు నింపుతుంది తప్ప రైతులకు ఉపయోగం లేదని అన్నారు. అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను దెబ్బతీసిన కెసిఆర్‌ను ఈసారి ఎన్నికల్లో గద్దె దింపాలని అన్నారు. ఇక మోడీ కేంద్రంలో కార్పొరేట్లకు ప్రజా ధనం దోచి పెట్టడం తప్ప చేసేది ఏమీ లేదని అన్నారు. ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న మోడీని కూడా ఈసారి ఎన్నికల్లో ఇంటికి సాగనంపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రొ.లక్ష్మీనారాయణ, ప్రొ.పద్మజా షా, గోవర్ధన్, డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు మహేష్, డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాయకులు పులి కల్పన, సతీష్, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## అమరుల కుటుంబాలను అక్కున చేర్చుకుంటాం..

**-కాంగ్రెస్ అభ్యర్థి మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్**




ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్

**వికారాబాద్, నవంబర్ 25, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమంలో అమరులైన అమరుల కుటుంబాలను అక్కున చేర్చుకుంటామని కాంగ్రెస్ అభ్యర్థి మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని మధు కాలాని, రాజీవ్‌నగర్, రిక్షా కాలనీ, రామయ్య గూడ, ఎంఐజి కాలనీలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రసాద్‌కుమార్ రాకను పురస్కరించుకుని కాలనీ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమా ంలు పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు వారి స్వస్థలంలో 250 గజాల ఇంటి స్థలం ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం కోసం అమరులైన అమరవీరుల కుటుంబాలకు ప్రతి నెల రూ.25 వేలు పింఛన్ ఇవ్వను న్నట్లు పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే సొంతపార్టీ వాళ్ళనే పట్టించుకోలేరని, అమరుల కుటుంబాల కోసం ఆలోచించే తీరిక ఆయనకు ఎక్కడిదని విమర్శించారు. సంపాదనపై ఉన్న ధ్యాస నియోజకవర్గ సమస్యలపై లేదని మండిపడ్డారు. ఏ గ్రామం వెళ్ళినా గతుకుల రోడ్లే దర్శనమిస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్ హయాంలో వేసిన రోడ్లకు కనీసం ప్యాచ్ వర్క్‌లు కూడా చేయలేదని ఎద్దేవ చేశారు. తాను అట్రాసిటీ కేసులు పెట్టి ఇబ్బంది పెట్టా నని ఎమ్మెల్యే ఆనంద్ ఆరోపణ చేశారని, అది రుజువు చేస్తే రాజకీయాల నుంచి తప్పు కుంటానని సవాల్ చేశారు. ఎమ్మెల్యే ఆనంద్ సొంత పార్టీ నేతలపైనే కేసులు పెట్టి ఇబ్బం దులకు గురి చేశారని ఆరోపించారు. పంచలింగాల్ సురేశ్ పై 21 కేసులు పెట్టారని, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కొండల్‌రెడ్డిపై కేసులు పెట్టారని, మున్సిపల్ చైర్‌సర్పన్ పై కూడా కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేసిన ఘనత ఎమ్మెల్యే ఆనంద్ కే దక్కిందని మండిపడ్డారు. ఇబ్బందులు పెట్టే ఎమ్మెల్యేను, బీఆర్ఎస్ ప్రభుత్వానికి త్వరలోనే గుణపా ఠం చెప్పాలని, ప్రతి ఒక్కరు చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుర్లపల్లి మంజుల, కాంగ్రెస్ పట్టణ

## భీంభరత్‌పై తప్పుడు కథనాలు సృష్టికర్త ఎమ్మెల్యే యాదయ్యనే

**-టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి**



కాలె యాదయ్యను ఫోటోను చూపిస్తున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి

**షాబాద్, నవంబర్ 25, ప్రభాతవార్త :** ఓటమి భయంతోనే భీంభరత్‌పై తప్పుడు కథనాలను సృష్టిస్తున్నది ఎమ్మెల్యే కాలె యాదయ్యనే అని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి అన్నారు. శనివారం షాబాద్ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో టీపీసీసీ కార్యదర్శి రాంరెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి భార్గవరామ్‌లతో కలిసి విలేకరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... రోజురోజుకు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ప్రజాధరణను చూసి ఎమ్మెల్యే కాలె యాదయ్య తన అనుచరులతో కలిసి కుట్రలకు తెరలేపారన్నారు. యాదయ్య అమాయకుడనే ముసుగులో అందరి కడుపులో తలలు పెడుతూ డ్రామాలు చేస్తాడన్నారు. భీం భరత్‌కు వ్యతిరేకంగా వాల్‌పోస్టర్లు అంటింటిన వారిపై స్థానిక ఇన్స్పెక్టర్ యాదయ్య నామమాత్రంగా బైండోవర్ చేసి చేతులు దులుపుకున్నారన్నారు. పోస్టర్లు అంటించి వారు జడ్పీటీసీతో కలిసి యాదయ్యకు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీకి ప్రచారం చేస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యాన్ని అధికారులు కాపాడాలన్నారు. నియోజకవర్గంలో యాదయ్య అనుచరులు భూముల కబ్జాలు, అక్రమ వెంచర్లలో బాగోతం అందరికి తెలిసిందేనన్నారు. ఎన్ని కుట్రలు చేసిన ఎన్నికల్లో చేవెళ్ల ప్రజలు యాదయ్యకు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీలు చెన్నయ్య, ఆశోక్, మల్లేష్, మాజీ సర్పంచులు యాదగిరి, సత్యనారాయణ, రవీంద్రనాయక్, బుచ్చయ్య, చెన్నయ్య, పెంటయ్య, సత్తయ్య, సీనియర్ నాయకులు తమ్మలి రవీందర్, జాకీర్, నర్సింలు, రషీద్‌పటేల్, అక్తర్‌పాష, నాయకులు రాహుల్, కిషోర్‌నాయక్, మాణిక్యం, రఘు, ఆంజనేయులు గౌడ్, వెంకట్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, నర్సింలు, యాదయ్య తదితరులు ఉన్నారు.

## ఉద్యోగులకు బదిలీలు సహజమే

**-మండల పిఆర్‌టియు అధ్యక్షుడు రాజశేఖర్**



అక్కమహదేవిని సన్మానిస్తున్న పిఆర్‌టియు అధ్యక్షుడు రాజశేఖర్

**పెద్దేముల్, నవంబరు 25, ప్రభాతవార్త:** ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులకు బదిలీలు సహజమేనని మండల పిఆర్‌టియు అధ్యక్షుడు రాజశేఖర్ అన్నారు. పెద్దేముల్ మండలం ఇందూరు జడ్‌పిహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేసి బదిలీపై వెళ్ళిన అక్కమహదేవిని శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దిన వారిలో అక్కమహదేవి ఒకరని అన్నారు. మంచి తనానికి, క్రమశిక్షణకు మారుపేరు అక్కమహదేవి అని అన్నారు. అక్కమహదేవిని ఆదర్శంగా తీసుకొని మిగతా ఉపాధ్యాయులు పాఠశాలకు తమ సేవలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు నర్సింగ్‌రావు, జి.నర్సిములు, అంజయ్య, ప్రభాకర్‌రెడ్డి, గొబ్ర్యానాయక్, విజయానంద్, రవికాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

### మృతుల కుటుంబాలకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు ఆర్థిక సాయం



ఆర్థిక సహయం అందజేస్తున్న జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్

**కడ్తాల్, నవంబరు 25 ప్రభాతవార్త :** కడ్తాల్ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో మృతి చెందిన మృతుల కుటుంబాలకు జర్పుల రాధాకృష్ణ ఛారిటబుల్ ట్రస్టు రూ. 25 వేల ఆర్థిక సహాయం అందించింది. సరికొండ గ్రామ పంచాయతీకి చెందిన షబ్బీర్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటి జిల్లా సభ్యులు, కడ్తాల్ జడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్ షబ్బీర్ కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5 వేల ఆర్థిక సాయం అందించారు. అనంతరం ముదివెన్ గ్రామ పంచాయతీలో మృతి చెందిన కొట్ర పుల్లమ్మ, కొంక రాములు కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబాలకు రూ. 10 వేల ఆర్థిక సాయం అందించారు. తదుపరి ఎక్వాయిపల్లి గ్రామంలో మృతిచెందిన బద్రిపల్లి సత్తయ్య, జయమ్మ కుటుంబాలను పరమర్శించి వారి కుటుంబానికి రూ. 10వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమలో సర్పంచ్‌లు యాదయ్య, భారతమ్మ నరసింహగౌడ్, రైతు కో ఆర్డినేటర్ జోగు వీరయ్య జంగయ్య యాదవ్, డైరెక్టర్ వెంకటయ్య, ఉపసర్పంచ్ నరేష్, వినోద్, ముత్యాలు, నాయకులు శ్రీను, రాజు, రాఘవరెడ్డి, పర్వతాలు, యాదయ్య, శివా, బిక్షపతి, అంజి, నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి అధికారంలోకి వస్తే అభివృద్ధి



ప్రచారం చేస్తున్న బీజేపీ అభ్యర్థి రత్నం సతీమణి ప్రమీల


**షాబాద్, నవంబర్ 25, ప్రభాతవార్త :** బీజేపీ పార్టీ అధికారంలోకి వస్తే అభివృద్ధి జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ అభ్యర్థి కె.ఎస్ రత్నం సతీమణి ప్రమీల అన్నారు. శనివారం మండల పరిధిలోని మద్దూర్ గ్రామంలో బీజేపీ అభ్యర్థి కె.ఎస్ రత్నంను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ....బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని, అందుకే బీజేపీని గెలిపించాలన్నారు. బీజేపీ పార్టీకి ఒకసారి అవకాశం ఇచ్చి గెలిపించాలన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కిరణ్, ప్రధాన కార్యదర్శి సురేష్, జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి, స్వచ్ఛభారత్ సెల్ రాష్ట్ర కనీన్వర్ రాము, నాయకులు రవీందర్‌రెడ్డి, మాణయ్య, మహేందర్, నారాయణ, మహేష్, రవిగౌడ్, గోవర్దన్, విజయ్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిజెపి నాయకులు

**శామీర్‌పేట, నవంబరు 25, ప్రభాతవార్త** అలియాబాద్ గ్రామానికి చెందిన పలువురు బిజెపి నాయకులు, యువకులు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు అలియాబాద్ గ్రామ మాజీ ఉపసర్పంచు, మండల కాంగ్రెస్ నాయకులు కె.కృష్ణారెడ్డి తెలిపారు. శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామంలో కాంగ్రెస్‌లో చేరిన వారిలో ఎ.నర్సింగ్‌రావు, జి.రాము, టి.రాజు, జి.సతీష్, ఎ.శంకర్, ఎం.సందీప్.టిప్రసాద్, బ్రహ్మాచారి, టి.మహేశ్, ఎం.మణికంఠ, టి.అభినాష్, ఎం.సంతోష్, ఎం.హేమంత్, ఎం.కిషోర్, ఆర్.శ్రీకాంత్, ఎం.శివ, ఎం.నిఖిల్, గణేశ్, పండు, కె.మణిశంకర్, కె.హర్ష, కె.సాయి చరణ్, జి.సంపత్, సి.హెచ్ కార్తిక్, అబ్బు, పలువురు ఉన్నారు. మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్‌యాదవ్ గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని శామీర్‌పేట మండల కాంగ్రెస్ నాయకులు కె.కృష్ణారెడ్డి కోరారు. దీనిలో శామీర్‌పేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు బండి రాంరెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## వివాహానికి పుస్తె, మెట్టెలు అందజేత

**శామీర్‌పేట, నవంబరు 25, ప్రభాతవార్త** అలియాబాద్ గ్రామానికి చెందిన ఆకుల వెంకటేశ కూతురు వివాహం సందర్భంగ ఆర్థికంగ చేయూతనందించటానికి బంగారు పుస్తె, వెండి మెట్టెలు విరాళంగ అందించటం జరిగిందని అలియాబాద్ గ్రామ సర్పంచు గుర్క కుమార్‌యాదవ్ పేర్కొన్నారు. శనివారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామానికి చెందిన ఆకుల వెంకటేశ కూతురు వివాహం మజీద్‌పూర్‌గుట్టపై జరిగినట్లు తెలిపారు. సేవా కార్యక్రమంలో భాగంగ తన వంతుగ కూతురు వివాహం కోసం చేయూత నివ్వటానికి పుస్తె, మెట్టెలు అందించినట్లు సర్పంచు గుర్క కుమార్ యాదవ్ తెలిపారు. గతంలో కూడ పలువురు పేదలు వివాహాలకు ఆర్థిక సహాయంగ కూడ చేయూత ఇవ్వటం జరుగుతుందని సర్పంచు తెలిపారు. మజీద్ పూర్ గుట్టపై జరిగిన ఈ వివాహ కార్యక్రమంలో సర్పంచు గుర్క కుమార్‌యాదవ్‌తో పాటు అలియాబాద్ వార్డుసభ్యులు నాగరాజు, నాయకులు మధుసూదన్‌రెడ్డి, పలువురు పాల్గొన్నారు. పేదలను ఆర్థికంగ ఆదుకోవటానికి, ఇబ్బందుల్లో ఉన్న వారికి వివాహ కార్యక్రమాలకు తన వంతుగ చేయూత నిస్తున్నట్లు ఆయన తెలిపారు.



అలియాబాద్ గ్రామానికి చెందిన ఆకుల వెంకటేశ కూతురు వివాహం సందర్భంగ పుస్తె, మెట్టెలు అందజేసిన అలియాబాద్ గ్రామ సర్పంచు గుర్క కుమార్‌యాదవ్, పాల్గొన్న తదితరులు

# రాజకీయాల్లో సంస్కారం ముఖ్యం : సుధీర్‌రెడ్డి

## తప్పుడు ఆరోపణలు చేస్తే సెప్టిక్‌ట్యాంక్‌లో ముంచుతా



దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి మంగళహారతి పడుతున్న మహిళలు



సమావేశంలో మాట్లాడుతున్న సుధీర్‌రెడ్డి

**ఎల్‌బినగర్, సైదాబాద్, నవంబరు 25 ప్రభాతవార్త:** స్వప్రయోజనాల కోసం రాజకీయ లబ్దికోసం తప్పుడు ఆరోపణలువేస్తే సహించేది లేదని రాజకీయాల్లో సమస్కారం ముఖ్యమని ఎల్బీనగర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. కొత్తపేటలోని మినర్వ హోటల్లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిజెపి, కాంగ్రెస్‌అభ్యర్థులపై అనేక కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. 40 సంవత్సరాల క్రితం వెళ్లిపోయిన కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్‌గౌడ్ రాజకీయం కోసం ఎల్బీనగర్‌లో పాకులాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటుకు నోటు కేసులో దొరికిన రేవంత్‌రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని సూచించారు. బిజెపి అభ్యర్థి సామ రంగారెడ్డిపై 8 కేసులున్నాయని ఆరోపించారు. మార్నింగ్‌వాక్‌పై జోకులు వేస్తూ తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్న వారిని హయాత్‌నగర్ సెప్టిక్‌ట్యాంక్‌లో ముంచుతానని హెచ్చరించారు. ఆస్తుల రాయించుకొని మోసాలు చేసిన వాటిని, స్వ ప్రయోజనాల కోసం ఆరాటపడే వారిని ఎన్నికల్లో ప్రజలు తరిమికొట్టాలన్నారు. ఎల్బీనగర్ బిఆర్ఎస్ ఇన్ఛార్జి రామ్మోహన్‌గౌడ్ మాట్లాడుతూ రాజకీయ పర్యటన కోసం వచ్చిన మధుయాష్కీ పోటీలో లేదని, ఓటు అడిగే హక్కు బిఆర్ఎస్ పార్టీకి మాత్రమే ఉందన్నారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్లు జిన్నారం విఠల్‌రెడ్డి, చెరుకు సంగీతప్రశాంత్‌గౌడ్, జీవి.సాగర్‌రెడ్డి, ముద్ద బోయిన శ్రీనివాస్‌రావు, కొప్పుల విఠల్‌రెడ్డి, ముద్దగౌని లక్ష్మీప్రసన్న, జిట్టా రాజశేఖర్‌రెడ్డి, పద్మనాయక్, కుంట్లూరు వెంకటేష్‌గౌడ్ పాల్గొన్నారు.

**ప్రజల ఆశీర్వాదంతో మరోసారి విజయం సాధిస్తా: దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి** ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రజలందరి ఆశీర్వాదంతో మరోసారి తప్పకుండా విజయం సాధిస్తానని బిఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. చంపాపేట డివిజన్‌లో పాదయాత్ర నిర్వహిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై గెలవ లేమని తెలిసే బిజెపి, కాంగ్రెస్ నాయకులు అసత్య ప్రచారాలు, అప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. బిజెపి నాయకులు చేసే అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. నియోజకవర్గం హద్దులు తెలియనివారు రాజకీయ పునరావాసం కోసం ఓటర్లను ప్రాధేయ పడడం హాస్యాస్పదమని అన్నారు. తాను చేసిన అభివృద్ధిని గుర్తించాలని, అభ్యర్థులను చూసి ఓటేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, మాజీ కార్పొరేటర్ గజ్జల సుష్మ మధుసూదన్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు రాజిరెడ్డి, విజయపురి రాఘవాచారి, సుంకోజు కృష్ణమాచారి, బసిగూడెం జంగారెడ్డి, ఒరుగంటి వెంకటేష్, రోజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**దేవిరెడ్డికి వైఎస్ఆర్‌టిపి మద్దతు...** ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి వైఎస్ఆర్‌టిపి మద్దతు పలుకుతుందని ఆ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు బండారు వెంకటరమణ తెలిపారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తో పాటు చంపాపేట డివిజన్‌లో ఆయన పాదయాత్రలో పాల్గొన్నారు.

# అవకాశమివ్వండి... అభివృద్ధి చేసి చూపిస్తా : బిఎల్‌ఆర్



ప్రచారం నిర్వహిస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి తదితరులు



అమీర్పేట్ చర్చిలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న బండారు

**ఉప్పల్, కుషాయిగూడ, నాచారం, నవంబరు 25 ప్రభాతవార్త :** ఉప్పల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశంకల్పించాలని, అభివృద్ధి చేసి చూపిస్తానని ఉప్పల్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు రామంతాపూర్ వెంకట్‌రెడ్డినగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సిఎం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందిందని, అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామన్నారు. బిఆర్ఎస్ పార్టీతోనే ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. పలువురు మహిళలు వీర తిలకం దిద్ది మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు డా.బి.వి. చారి, కార్యదర్శి సోమిరెడ్డి, గడ్డం వెంకట్‌సాయి తదితరులు పాల్గొన్నారు.

**కార్తీకమాస పూజల్లో పాల్గొన్న బిఎల్‌ఆర్...** రామంతాపూర్ పూనంభవన్‌లో ప్రగతినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్తీక మాస పూజల్లో బండారి లక్ష్మారెడ్డి, గంధం జ్యోష్ణ నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు. కార్తీక మాసంలో మహిళలు ఎంతో పవిత్రంగా పూజలు చేసుకుంటారని, ఆనందోత్సవాలతో పూజలు నిర్వహించుకోవాలని ఆయన పేర్కొన్నారు.

**మల్లాపూర్‌లో బిఎల్‌ఆర్ విస్తృత ప్రచారం..** మల్లాపూర్‌లో మార్నింగ్ వాకర్స్‌లో బండారి లక్ష్మారెడ్డి పాల్గొని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్‌తోనే న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, నేతలు కటార్ల భాస్కర్, వై.మల్లేష్, ఉస్మాన్, ధర్మారెడ్డి, శ్రీనివాస్, దుర్గాప్రసాద్, నోమాస్ తదితరులు పాల్గొన్నారు.

**మైనార్టీల సంక్షేమానికి కృషి....** రాష్ట్రం అన్ని వర్గాలతో పాటు మైనార్టీల సంక్షేమం కోసం కృషి చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలోని క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మీర్‌పేట్, హెచ్‌బి కాలనీ డివిజన్ పరిధిలోని రాజీవ్‌నగర్ క్రైస్ట్ గాస్పల్ బాప్టిస్ట్ చర్చ్‌లో ఏర్పాటు చేసిన క్రైస్తవ సహోదరుల సమావేశంలో పాల్గొన్న లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రబుదాస్‌లు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాలను గౌరవిస్తుందని, ఉప్పల్ భగాయత్‌లో 2 ఎకరాల్లో 10కోట్ల రూపాయలతో క్రిస్టియన్ భవన్ నిర్మిస్తున్నారన్నారు. అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న బీఆర్ఎస్ పార్టీని ఆదరించి, కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బొంతు శ్రీదేవీయాదవ్, పన్నాల దేవేందర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు పావని మణిపాల్‌రెడ్డి, గొల్లూరి అంజయ్య, బీఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్, గంధం నాగేశ్వరరావు, క్రిస్టియన్ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

**ఆర్‌ఎంపీ... పిఎంపీ వైద్యుల సంక్షేమానికి కృషి : బిఎల్‌ఆర్...** ఆర్‌ఎంపీ, పిఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గొల్లూరి చక్రపాణి ఆధ్వర్యంలో ఐడిఎ నాచారంలోని స్వాగత్ ఫంక్షన్ హాల్లో డాక్టర్లతో అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఆర్‌ఎంపీ, పిఎంపి వైద్యుల సంక్షేమం కోసం తాను కృషి చేస్తానని తనకు ఓటువేయాలని పేర్కొన్నారు. డాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు బీఎల్‌ఆర్‌కు ఓటు వేస్తామని తీర్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, గొల్లూరి అంజయ్య, డాక్టర్లు బిక్షపతి, సాలోమన్ శ్రీనివాస్, సి.యాదగిరి, వెంకన్నగౌడ్, సూర్యప్రకాష్, ఇస్మాయిల్, శ్రీనివాస్‌నాయక్, సువర్ణ, హిమబిందు, సుభాష్, రామకృష్ణ, సల్మాన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి : మర్రి రాజశేఖర్‌రెడ్డి



పాదయాత్రలో మర్రి రాజశేఖర్‌రెడ్డిని దీవిస్తున్న మహిళ....

**నేరెడ్‌మెట్, మల్కాజిగిరి, నవంబర్ 25 ప్రభాతవార్త:** కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలుస్తుందని, రాష్ట్రాన్ని మరింత అభివృద్ది పరచాలంటే కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందని మల్కాజిగిరి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. వినాయక్‌నగర్ డివిజన్ పరిధిలోని వినాయక్‌నగర్, అంబేద్కర్‌నగర్, సూర్యనగర్, శారదనగర్ తదితర ప్రాంతాల్లో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలతో కలసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ రాష్ట్రం ప్రవేశపెట్టలేని విధంగా మన రాష్ట్రంలో పేద, బడుగు, బలహీనవర్గాలు, మహిళల అభివృద్ధికోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందిందని, అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామన్నారు. బిఆర్ఎస్ పార్టీతోనే ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మల్కాజిగిరి, ఆనంద్‌బాగ్ డివిజన్లలో...** మల్కాజిగిరి బిఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి శనివారం మల్కాజిగిరి, ఆనంద్‌బాగ్, అల్వాల్, రామ్‌నగర్ కాలనీ, తదితర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం, రైతుల కోసం రైతుబంధు, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచినీరు, అనేక సంక్షేమ పథకాలను కెసిఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, సీఎం కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కాగానే ఆసరా పెన్షన్లు 5వేలు ఇస్తారన్నారు. అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ కల్లబొల్లి హామీలు ఇస్తుందని వారిని ఎవరు నమ్మరని, మోసాలు చేసే పార్టీలకు ప్రజలు సరైన గుణపాఠం చెప్తారన్నారు. నాకు అవకాశం కల్పిస్తే మల్కాజిగిరి నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు తయారుచేసామని, అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యప్రకాశ్‌రెడ్డి, సతీష్, వియన్ రాజు, రాజేందర్, సంజీవరెడ్డి, నిర్మలరెడ్డి, మాధవి, సంధ్యతోపాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ మినీ శిల్పారామంలో ప్రదర్శనలు



ఉప్పల్ మినీ శిల్పారామంలో కథక్ ప్రదర్శన నిర్వహిస్తున్న కళాకారులు

**ఉప్పల్, నవంబరు 25 ప్రభాతవార్త :** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం డా.చంద్ర తప సహారాయ్ శిష్య బృందం ఆధ్వర్యంలో కథక్ నృత్య ప్రదర్శన ఆహుతులను ఎంతో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా సరస్వతి చందన, శివ చందన, తీన్‌తాల్, జాప్రాల్, గురు చందన అంశాలను ఆరాద్య, డివిశా, నవ్య, వినయ, శాన్వి, కేతకి, అన్వి, ఆహానా, శరణ్య, భవిత, నవ్య, వైష్టవి, యుక్త అభిష, అనంద, సరయు, శృతి తదితరులు తమ ప్రదర్శనలతో ఆహుతులను మెప్పించారు. శనివారం సెలవు దినం కావడంతో సందర్శకుల నుంచి మంచి స్పందన వచ్చిందని నిర్వహకులు తెలిపారు.


# డాక్టర్ శ్రీనివాస్‌నాయక్‌కు రియాల్టీ రంగంలో విజనరీ లీడర్ ఐకాన్ అవార్డు



అవార్డు అందుకుంటున్న డాక్టర్ శ్రీనివాస్‌నాయక్

**ఎల్‌బినగర్, నవంబరు 25 ప్రభాతవార్త:** రియల్ ఎస్టేట్ రంగంలో అత్యుత్తమ విజయాలు సాధించిన రియల్ విజన్ హోమ్స్ చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్‌నాయక్ ఢిల్లీలో జరిగిన ఆస్రా 5వ నేషనల్ సమ్మిట్‌లో విజనరీ లీడర్‌ఐకాన్ అవార్డును తెలంగాణ రేరా చైర్మెన్ ఎన్.సత్యనారాయణ అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌నాయక్ మాట్లాడుతూ ఈ అవార్డు రావడం నాలో మరింత బాధ్యతను పెంచిందన్నారు. స్థాపించిన అనతి కాలంలోనే ఎంతోమందికి ఉపాధి కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపామన్నారు. ఈ అవార్డు రావడం రెట్టింపుఉత్సాహం నెలకొందన్నారు. వినియోగదారుల ఫోరం అయిన ఆసరా ఫౌండేషన్ స్టేట్ కోఆర్డినేటర్ కూడా ఎంతోమంది వినియోగదారుల సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చి న్యాయం చేశానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కన్స్యూమర్ ఎఫైర్స్ సెక్రెటరీ రోహిత్‌కుమార్‌సింగ్, అడ్వకేట్ అసోసియేషన్ ఫర్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అండ్ అవేర్నెస్(ఆసరా) చైర్మన్ హబీబ్ సుల్తానిఅలీ, సినీనటుడు అలీ, పలు రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం : మల్‌రెడ్డి



సమావేశంలో ప్రసంగిస్తున్న మల్‌రెడ్డి రంగారెడ్డి, చిత్రంలో తీన్మార్ మల్లన్న

**తుర్కయంజాల్, నవంబరు 25 ప్రభాతవార్త:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కొత్తకుర్మా మంగమ్మశివకుమార్ అధ్యక్షతన నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి, తీన్మార్ మల్లన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ అధికారంలో ఉంటే పెన్షన్ 2వేలే వస్తుందని, జరగబోయే ఎన్నికల్లో కేసీఆర్‌ను బొందపెట్టి కాంగ్రెస్‌ను గెలిపిస్తే పెన్షన్ 4వేలు వస్తుందని మల్‌రెడ్డి రంగారెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వస్తేనే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షోలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. వివిధ మున్సిపాలిటీనుండి ర్యాలీ ప్రారంభమై తుర్కయంజాల్‌చౌరస్తా వరకు చేరుకుంది. ఈ సందర్భంగా తుర్కయంజాల్ మున్సిపాలిటీ అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సభలో ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి మద్దతుగా పాల్గొనగా తీన్మార్ మల్లన్న ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని తెలిపారు. వైఎస్‌ఆర్ హయాంలోనే నగరం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. అంతర్జాతీయ విమానాశ్రయం, హైటెక్ సిటీ, ఫార్మా కంపెనీలు వచ్చాయని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరాభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎంతో కృషి చేసిందన్నారు. మీకు ఎప్పుడు ఏ కష్టం వచ్చినా తుర్కయంజాల్ మున్సిపాలిటీ తొర్రూరు గ్రామంలోనే మల్‌రెడ్డి రంగారెడ్డి అందుబాటులో ఉంటారని, నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. అఖండమెజార్టీతో గెలిపిస్తే రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఆయన అభివృద్ధి చేస్తానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలను అమలు చేసే బాధ్యత తమదేనన్నారు. మహిళలకు ప్రతినెలా 2,500 రూపాయలు అందిస్తామన్నారు. 500లకే సిలిండర్‌ను అందజేసి ఆడబిడ్డలకష్టాలు తీరుస్తామన్నారు. పేదవారు ఇళ్లు కట్టుకుంటే 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తామని చెప్పారు. ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యసాయం అందిస్తామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే సౌకర్యం కల్పిస్తామన్నారు. ప్రతి ఇంటికి 200 యూనిట్లవరకు కరెంటు ఉచితంగా అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్‌రెడ్డి రాంరెడ్డి, మర్రి నిరంజన్‌రెడ్డి, లక్ష్మీపతి, ఈసీ శేఖర్ మామ, చిలుక మనసుందన్‌రెడ్డి, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ రామిరెడ్డి, వైస్ చైర్‌పర్సన్ గుండ్ల హరితధనరాజ్‌గౌడ్, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ కోసికే ఐలయ్య, కౌన్సిలర్లు మేతరి అనురాధ దర్శన్, కుంట ఉదయశ్రీ గోపాల్‌రెడ్డి, గుండా భాగ్యమ్మధనరాజ్, నక్క శివలింగంగౌడ్, బండారి బాలరాజ్, కంబాలపల్లి ధనరాజ్, దాసరి సుధాకర్‌రెడ్డి, బాయ్ ముత్క శ్రీనివాస్, నక్క శేఖర్‌యాదవ్, హనుమంత్‌గౌడ్, మూడవత్ మోహన్‌నాయక్, సభావాట్ దేశనాయక్, రాగ్యానాయక్, రాజునాయక్, మంగళనాయక్, మంగ్యనాయక్, జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, కార్యకర్తలు, మహిళలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సేవకునిగా పని చేస్తా.. నాకు అవకాశమివ్వండి: కెఎల్‌ఆర్



విజయ సంకేతం చూపుతున్న కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి



కెఎల్‌ఆర్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న ఆయన సతీమణి విజయలక్ష్మి

**సరూర్‌నగర్, నవంబర్ 25 ప్రభాతవార్త:** తనను ఈ ఎన్నికల్లో ఆశీర్వదించి గెలిపిస్తే మహేశ్వరం నియోజకవర్గ ప్రజలకు సేవకునిగా పని చేస్తానని కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని కుర్మల్‌గూడ, నాదర్‌గుల్, గుర్రంగూడ తదితర ప్రాంతాల్లో మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ మర్రి హన్మంత్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి కందాడి శ్రీరాంరెడ్డి, భాగ్యనగర్ సొసైటీ వైస్ చైర్మన్ బంగారు బాబు, పెత్తుల్ల ఆనంద్‌రెడ్డి, బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి, పుట్టగళ్ళ జగన్, బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో రోడ్ షోల్లో కెఎల్‌ఆర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలన మొత్తం అవినీతి, అక్రమాలమయమనీ రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని తెలిపారు. సుపరిపాలన అందించేది కాంగ్రెసేనని ఆయన స్పష్టం చేశారు. బిఆర్ఎస్ పాలనకు చరమ గీతం పాడి కాంగ్రెస్‌ను గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని కెఎల్‌ఆర్ తెలిపారు.

**మీర్‌పేట్‌లో కెఎల్‌ఆర్ సతీమణి విజయలక్ష్మి ప్రచారం** తన భర్త కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి విజయలక్ష్మి మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని త్రివేణినగర్ కాలనీలో ఇంటింటి ప్రచారం చేశారు. బడంగ్‌పేట్ మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డితో పాటు కార్పొరేటర్లు ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, వేముల నర్సింహ తదితరులతో కలిసి ఆమె ఓటర్లకు సోనియా 6 గ్యారంటీ పథకాలకు సంబంధించిన కరపత్రాలు పంచుతూ ఓట్లను అభ్యర్థించారు. ప్రచారం అనంతరం మేయర్ పారిజాత ఆధ్వర్యంలో పలువు రు యువకులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో చిగిరింత యాదగిరి రెడ్డి, సామల సంతోష్‌రెడ్డి, యాదిరెడ్డి, మనోజ్, విక్రం తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడికి నేతల ఘన స్వాగతం



బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములుకు మద్దతుగా ప్రచారానికి వచ్చిన ప్రధాని నరేంద్రమోడికి స్వాగతం పలుకుతున్న కొలన్ శంకర్‌రెడ్డి తదితరులు

**సరూర్‌నగర్, నవంబర్ 25 ప్రభాతవార్త:** ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం సాయంత్రం మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడలో మహేశ్వరం నియోజకవర్గ బిజెపి అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్‌కు మద్దతుగా ఏర్పాటు చేసిన సకల జనుల విజయ సంకల్ప సభకు విచ్చేసిన ప్రధాని నరేంద్రమోడికి బిజెపి నాయకులు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక హెలికాప్టర్‌లో సభకు వచ్చిన ప్రధానిని ఆహ్వాన కమిటీకి చెందిన రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు, సింగిల్ విండో మాజీ చైర్మన్ కొలన్ శంకర్‌రెడ్డి తదితరులు ఘన స్వాగతం పలికారు. కాగా మోడీ సభకు మహేశ్వరం నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన బిజెపి నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల శ్రేణులు, పార్టీ సానుభూతిపరులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# నా చివరి శ్వాస వరకు మహేశ్వరం ప్రజలకు సేవ చేస్తా: సబితా ఇంద్రారెడ్డి




ప్రజలకు అభివాదం చేస్తున్న సబితా ఇంద్రారెడ్డి: పక్కన కౌశిక్‌రెడ్డి తదితరులు

**సరూర్‌నగర్, నవంబర్ 25 ప్రభాతవార్త:** నా చివరి శ్వాస వరకు మహేశ్వరం నియోజకవర్గ ప్రజలకు సేవలందిస్తానని బిఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా ఆమె మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని వివిధ డివిజన్లలో యువ నేత పట్లోళ్ళ కౌశిక్‌రెడ్డి, మేయర్ ముదావత్ దుర్గదీప్‌లాల్‌చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, పలువురు కార్పొరేటర్లతో కలిసి రోడ్ షోలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి, ఇక్కడి ప్రజల సంక్షేమానికి తాను ఏనాడో అంకితమయ్యానని అన్నారు. భారీ వర్షాల సమయంలో ముంపు సమస్యలు వచ్చినప్పుడు తాను మోకాళ్ళ నీటితో ముంపు బాధితుల ఇళ్ళకు వెళ్ళి పరామర్శించాననీ తాను తిరిగినంతగా మరే పార్టీ నాయకుడు తిరగలేదన్నారు. కరోనా సమయంలో ప్రజలకు అండగా ఉండి వారిలో ధైర్యాన్ని నింపానని గుర్తు చేశారు. వరదలు, కరోనా సమయంలో కనిపించని నేతలు ఇప్పుడు ఎన్నికలు వచ్చాయని ప్రజల వద్దకు ఓట్ల కోసం వస్తున్నారని ఆమె ఎద్దేవా చేశారు. నియోజకవర్గ సరిహద్దులు కూడా తెలియని వారు ఈ ఎన్నికల్లో పోటీ చేయడం విడ్డూరంగా ఉందని, ఈ ఎన్నికలయ్యాక వారు కనిపించరని ఆమె పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం తన వల్లే సాధ్యమవుతుందన్నారు. ప్రజలు ఆశీర్వదించి మరోసారి గెలిపిస్తే అభివృద్ధి, సంక్షేమాన్ని ముందుకు తీసుకుపోతానన్నారు. కెసిఆర్ ప్రకటించిన మానిఫెస్టోలోని హామీలను అమలు చేస్తానని ఆమె స్పష్టం చేశారు.

# బీసీగా గణన చేసి మనమెంతో మనకంత : మధుయాష్కిగౌడ్



కాంగ్రెస్ కండువా కప్పుతున్న మధుయాష్కిగౌడ్

**ఎల్‌బినగర్, నవంబరు 25 ప్రభాతవార్త:** రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని రాహుల్ గాంధీ చెప్పిన విధంగా బీసీ జనగన చేస్తాం, కులగణన చేసి మనమెంతో మనకంత అన్న విధంగా అన్ని రంగాల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తామని ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కీగౌడ్ పేర్కొన్నారు. నాగోల్ కాత్యాయని గార్డెన్స్‌లో బీసీ బహుజన సంఘాల ఆత్మీయ సమ్మేళనంలో మధుయాష్కీగౌడ్ పాల్గొని మాట్లాడుతూ 50శాతం జనాభా ఉన్న మనకు కేవలం 3 కోట్ల రూపాయలు విడుదల చేసినట్టు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మేనిఫెస్టోలో ఉందని, దాదాపు 3లక్షల జనాభాకు 3 కోట్లు అంటే మనిషికి వంద రూపాయలని ఇంతకంటే అవమానం ఇంకొకటి ఉంటుందన్నారు. చదువుకునే అవకాశం ఇస్తే రాజ్యాధికారం కోరతారని చదువును దూరం చేసే కుట్ర చేస్తున్నారని, బీసీల రిజర్వేషన్ తగ్గించిన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు బొంద పెట్టబోతున్నారని అన్ని సర్వేలు, ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. అసెంబ్లీలో బీసీల ప్రతినిధులు రానురాను తగ్గిపోతున్నారని అది సమ సమాజ నిర్మాణానికి అడ్డంకి అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దొరల దోపిడీ పాలనకు అంతం పలకాలంటే హస్తం గుర్తుపై ఓటేసి స్వేచ్ఛయుత తెలంగాణ వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గోపా అధ్యక్షులు మిద్దెల రమేష్‌బాబు, మజీర్ ప్రకాష్‌గౌడ్, చెరకు చిరంజీవి, స్వతిన్, శైలజరెడ్డి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపకు బిజెపి ప్రచారం : సామ



ప్రచారం నిర్వహిస్తున్న బిజెపి అభ్యర్థి సామ రంగారెడ్డి, లచ్చిరెడ్డి తదితరులు

**వనస్థలిపురం, నవంబర్ 25 ప్రభాతవార్త:** ఎల్‌బినగర్ నియోజకవర్గంలో బిజెపి ఎన్నికల ప్రచారంలో భాగంగా బి.యన్.రెడ్డినగర్ డివిజన్‌లోని టీచర్స్ కాలనీ ఫేస్ 1,2, సాహెబ్‌నగర్‌లో ఎల్బీనగర్ బిజెపి అభ్యర్థి సామ రంగారెడ్డి డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సామ రంగారెడ్డి మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గంలో బిజెపిజెండా ఎగురవేయడం వేయడం ఖాయమని, ప్రజలంతా డబల్ ఇంజన్ సర్కార్ కోసం ఎదురుచూస్తున్నారని, ఎల్బీనగర్ నియోజకవర్గంలో నాకు ప్రతీ గల్లీ, ప్రతీ ఇల్లు తెలుసని, నేను పుట్టింది ఇక్కడే, ఇక్కడ ప్రజల సమస్యలు తెలుసు, ఇక్కడ పేదప్రజల బాధలు తెలుసని, వాటి పరిష్కారానికై అనేక సంవత్సరాలు పోరాటం చేశానన్నారు. నా పోరాటాలను గుర్తించి బీజేపీ కార్యకర్త అయిన నాకు ఎల్బీనగర్‌లో బిజెపి అభ్యర్థిగా అవకాశం ఇచ్చారని, ఒక్కసారి బీజేపీ పార్టీకి అవకాశమిస్తే నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసే బాధ్యత మాదే అని సామ రంగారెడ్డి హామీ ఇచ్చారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుర్రం శ్రీనివాస్‌రెడ్డి, సామ ప్రభాకర్‌రెడ్డి, రాజిరెడ్డి, భూపాల్‌రెడ్డి, దామోదరరెడ్డి, రఘురాంనేత, శంకరయ్యగౌడ్, విష్ణువర్ధన్ రావు తదితరులు పాల్గొన్నారు.